జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 14, సెప్టెంబర్ 2024 ‖ ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం


## క్రైస్తవం వీడి హిందువుగా సమంత

హైదరాబాద్, మహానాడు:

క్రైస్తవం వీడి హిందువుగా సమంత మారింది. సౌత్ ఇండియన్ తెలుగు హీరోయిన్ సమంత స్వామి జగ్గీ వాసుదేవ్ జీ సమక్షంలో క్రైస్తవమతాన్ని వీడి హిందువుగా మారింది. కోట్ల రూపాయలున్నా, కార్పొరేట్ ఆసుపత్రులు ఉన్నా సమంత ఆరోగ్య సమస్యకు స్వామి జగ్గీ వాసుదేవ్... లక్ష 'ఓంకార' మంత్ర జపంతో నయం చేసి ఉపశమనం పొందేలా మార్గదర్శనం చేశారు. దీంతో ఆమె జగ్గీవాసుదేవ్ వద్ద క్రైస్తవం వీడి హిందూ ధర్మం స్వీకరించింది. తాను పుట్టింది క్రిస్టియానిటీలో కానీ తానూ పోయేది హిందూధర్మంలో అని తానూ చెప్పడం విశేషం. ఎందుకు వదిలారు అని ప్రశ్నిస్తే... ధర్మానుసారం ఎన్నో 'ప్రశ్నలకు' సమాధానం హిందూ ధర్మంలో దొరికాయని ఆవిడ తెలపడం కొసమెరుపు.





# కూటమిపై ఐపీఎస్ కుట్ర?

- వి'జల'వాడను ముంచే యత్నం?
- సాయం జరగడం లేదంటూ ముసుగు వీరులతో ప్రచారం
- ఎవరా ఐపిఎస్? ఏమా కథ?
- సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్న వార్తా కథనం

(వీరభద్రరావు)

విజయవాడను వరదలు ముంచెత్తాయి. జనజీవనం తల్లడిల్లింది. కొండచరియలు విరిగిపడి చనిపోయారు. ఇంట్లోకే మోకాల్లోతు నీళ్లు చేరాయి. వంటసామాగ్రి అంతా తడిసిపోవడమో, కొట్టుకుపోవడమో చూశాం. ఏడుపదుల వయసు దాటిన సీఎం చంద్రబాబునాయుడు తన వయసును కూడా లెక్కచేయకుండా అర్ధరాత్రి, అపరాత్రి బోట్లు వేసుకుని బాధితులకు భరోసా ఇచ్చారు.

ఆయన కూడా నడుంలోతు నీటిలో దిగి, బాధితులను పరామర్శించారు. కలెక్టరేట్‌రేట్‌నే సచివాలయంగా మార్చేశారు. బస్సులోనే నిద్ర పోయారు. డ్రోన్ల ద్వారా ఆహారం అందించారు. డ్రోన్ల ద్వారా బ్లీచింగ్ చల్లించారు. ప్రతి ఇంట్లోకి ఫైరింజన్ పైపులను పంపి, క్లీన్ చేయించారు. తడిసిపోయిన మోటారుసైకిళ్లు రిపేరు చేయించేందుకు ఎక్కడెక్కడి మెకానిక్కులను ఆగమేఘాలపై తీసుకువచ్చారు.

దీనితో బాధితులు కొద్దిగా ఊపిరిపీల్చుకునే సమయంలోనే.. ప్రకాశం బ్యారేజీకి మూడు ఇనుప పడవలు అడ్డు పెట్టి, విజయవాడను ముంచేయాలన్న కుట్ర. అసలు సర్కారు నయాపైసా సాయం చేయడం లేదంటూ, బాధితుల రూపంలో వైకాపా కార్యకర్తల బురద రాజకీయం. అసలు దీనికి స్క్రీన్ ప్లే ఎవరు? జగన్ జమానాలో ఆయన కళ్లలో మెరుపుల కోసం పరితపించిన ఆ ఐపిఎస్ అధికారే.. ఈ కుట్రకు కథ, మాటలు, దర్శకుడా?.. అవునని

మిగతా.. 2లో





## ప్రతి బాధితుడికి ప్రభుత్వ సాయం అందాల్సిందే

- ఎన్యుమరేషన్ పక్కాగా జరగాల్సిందే
- 2,14,698 హెక్టార్లలో పంటలకు దెబ్బ
- వరద బాధితులకు పరిహారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- ఎన్యుమరేషన్‌పై మంత్రులు, అధికారులతో సిఎం రివ్యూ

అమరావతి,మహానాడు:

భారీ వర్షాలు, వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధం అవుతోంది. ఇప్పటికే మొదలైన నష్టం వివరాల సేకరణ ప్రక్రియపై

సిఎం చంద్రబాబు రివ్యూ చేశారు. సచివాలయంలో మంత్రులు, అధికారులతో సమీక్ష చేసిన ముఖ్యమంత్రి, ప్రతి బాధితుడికి ప్రభుత్వం సాయం అందేలా చూడాల్సిన అవసరం ఉందని చెప్పారు.

ఎన్యుమరేషన్ పక్కాగా జరగాలని, నష్టపోయిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సాయం చేరాలని అన్నారు. సహాయ చర్యలపై ప్రజలు సంతృప్తితో ఉన్నారని..పరిహారం విషయంలో శాస్త్రీయంగా ఆలోచన చేసి జాబితా రూపొందించాలని సిఎం అన్నారు. నష్టం అంచనాలు పూర్తి చేస్తే....17వ తేదీ బాధితులకు సాయం అందిద్దామని సిఎం పేర్కొన్నారు. ఎన్యుమరేషన్ జరుపుతున్న విధానాన్ని, వివరాలను ముఖ్యమంత్రి కి అధికారులు వివరించారు.

ఇల్లు పూర్తిగా మునిగి ఆస్తినష్టం జరిగిన వారితో పాటు..మొదటి ఫ్లోర్ లో ఉన్నవారికి సైతం సాయం ప్రకటించాలని ప్రభుత్వం యోచిస్తోంది. వరద కారణంగా ఇంట్లో వస్తువులు అన్నీ పాడైపోయిన మొదటి అంతస్తువారికి ఒక మొత్తం, రెండో ఫ్లోర్ నుంచి ఆ పైన ఉన్నవాళ్లకి కొంత మొత్తం ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. అలాగే దెబ్బతిన్న ద్విచక్రవాహనాలకు కూడా పరిహారం ఇచ్చే ఆలోచన చేస్తున్నారు.

పూర్తిగా ఇల్లు దెబ్బతిన్న వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొత్త ఇల్లు నిర్మించి ఇవ్వనున్నారు.

మిగతా.. 2లో

## క్లెయిమ్‌ల పరిష్కారంలో వేగంతో పాటు సరైన న్యాయం అవసరం

- మానవతా కోణంలోనూ బాధితులకు సహాయ సహకారాలు అందించాలి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయాల్సిందంతా చేస్తున్నాయి
- ఇన్సూరెన్స్, బ్యాంకులు సేవలందించాలి
- సంస్థలపై విశ్వసనీయత పెరిగేలా కృషిచేయాలి
- ఏడు రోజుల్లో క్లెయిమ్‌లు పరిష్కరించాలి
- ఏ ఒక్కరికీ అన్యాయం జరగకూడదు... చివరి మైలు వరకూ న్యాయం అందాలి.
- సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

8లో

## ఘోర బస్సు ప్రమాదంపై చంద్రబాబు దిగ్భ్రాంతి

- మృతి చెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి 5 లక్షలు ఎక్స్‌గేషియా

8లో

## వైసీపీలో 'మామా అల్లుళ్ల' పంచాయతీ

- మామ బాలినేనిని బుజ్జగిస్తున్న అల్లుడు జగన్
- గతంలో బాలినేనికి అపాయింట్‌మెంట్ ఇవ్వని వైనం
- ఓడినా పిలిచి మాట్లాడని జగన్‌పై బాలినేని ఫైర్
- పార్టీ మార్పు వార్తలతో మామను పిలిచిన అల్లుడు
- తన 'లెక్క' తనకివ్వాలన్న బాలినేని
- అప్పుల్లో ఉన్నానని ఆవేదన
- వైజాగ్ క్వారీని గతంలో జగన్‌కు అమ్మేసిన బాలినేని
- ఆ డబ్బు కూడా ఇవ్వని జగన్
- నేనూ నష్టపోయా, డబ్బుల్లేవన్న జగన్
- మళ్లీ మనమే అధికారంలోకి వస్తున్నామని ధీమా
- గుంటూరులో వచ్చిన జనాలకు వివరించిన జగన్
- పదవి వద్దు నా పైసలు నాకిమ్మన్న బాలినేని
- కుర్చీ విసిరేసి వెళ్లిన బాలినేని
- సజ్జల, కెఎన్నార్ బుజ్జగించినా వినని బాలినేని
- బాలినేని జనసేనలో చేరిక ఉత్తిదేనట



(మార్తి సుబ్రహ్మణ్యం)

వైసీపీలో మామా అల్లుళ్ల పంచాయితీ నడుస్తోంది. వైసీపీ అధినేత జగన్-మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి మామా అల్లుళ్లన్నది తెలిసిందే. చిల్లర రాజకీయాలు కాకుండా, ముక్కుసూటిగా వ్యవహరించే

మిగతా.. 2లో

## 'ఆయుష్'కు పెరిగిన ఆయుష్షు!

- అండగా ఉంటామని కేంద్రం హామీ
- గత ఐదేళ్లలో రాష్ట్రానికి దక్కిన సాయం కేవలం రూ.38 కోట్లు
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రూ.91 కోట్లు ఇచ్చేందుకు అంగీకారం
- ఫలించిన ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ కృషి
- నూతన ప్రభుత్వ కళాశాలపై జగన్ నిర్లక్ష్యంపై మంత్రి మండిపాటు
- ఆ వైద్య కళాశాలలన్నీ పూర్తి చేస్తాం



విజయవాడ, మహానాడు:

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2024-25) రాష్ట్రంలో ఆయుష్ సేవల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మున్నెన్నడూ లేనివిధంగా రూ.90 కోట్ల 84 లక్షలు నిధులు అందించడానికి సమ్మతించింది. ఈ మేరకు రాష్ట్ర ఆయుష్ విభాగానికి సమాచారం అందినట్టు రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ శుక్రవారం వెల్లడించారు. సచివాలయంలో తనను కలిసిన పాత్రికేయులతో మాట్లాడుతూ.... 2019-24 కాలంలో ఆయుష్ విభాగానికి కేవలం రూ.38 కోట్లు మాత్రమే కేంద్ర నిధులు లభించగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి తమ విజ్ఞప్తి మేరకు కేంద్ర సాయాన్ని భారీగా

మిగతా.. 2లో



## సిసోడియా..వాటీజ్ దిస్?

- బలుపు తగ్గించుకోవాలి

(అడుసుమిల్లి శ్రీనివాసరావు)




వారు ప్రజల చేత ఎన్నుకోబడి.. ప్రజల కొరకు పని చేస్తున్నారు. వారి పట్ల కనీస మర్యాద లేకుండా ఈ అధికారి సిసోడియా ప్రవర్తించారు. ఇది చాలా అభ్యంతరకరం.

అతను పబ్లిక్ సర్వెంట్.. వారు పబ్లిక్ రిప్రజంటేటివ్స్.. పైగా మంత్రులుగా బాధ్యతలు స్వీకరించి పనిచేస్తున్నవారు. ఆ అధికారి బలుపు తగ్గించుకోవాలి. లేదా జగన్ ట్రీట్మెంట్ ఏమైనా కావాలేమో అడగండి. అది ఇచ్చేసేయండి. తప్పదు కొన్ని సార్లు వాళ్ళకు గౌరవమివ్వడం తగదు. వాళ్ళకు ఆ అర్హత లేదని పదే పదే నిరూపించుకుంటున్నారు. ప్రభుత్వ పెద్దలు గమనించాలి. మీ సహచర మంత్రుల పట్ల ఈ అధికారి బిహేవియర్ చాలా అంటే చాలా అభ్యంతరకరం.



06

వరద బాధితులకు విరాళాలు




05

రూపాయి తియ్యడు... కేంద్రాన్ని కోరాడు!



02

శభాష్.. రేవంత్!



3

వయోవృద్ధుల సంక్షేమానికి 'పెద్దకొడుకు మోదీ' ఆపన్నహస్తం



04

చిన్న జీయర్, ఆనంద సాయిని రేవంత్ ఆంధ్రోడు అనలేదా?

## దేశంలో అతి పెద్ద భూ యజమాని కాథలిక్ చర్చ్

న్యూఢిల్లీ, మహానాడు:



భారత ప్రభుత్వం తర్వాత దేశంలో రెండో అతి పెద్ద భూ యజమానిగా కాథలిక్ చర్చ్ ఆఫ్ ఇండియా నిలిచింది. 2021 ఫిబ్రవరి నాటికి ఈ సంస్థ ఆధీనంలో అన్ని రాష్ట్రాల్లో కలిపి 17.29 కోట్ల ఎకరాల భూమి ఉంది. వీటిలో 2012 నాటికే 2,457 ఆస్పత్రులు, 240 మెడికల్/నర్సింగ్ కాలేజీలు, 14 వేలకు పైగా స్కూళ్లు, చర్చిలు, ఇతర సంస్థలు ఉన్నాయి. బ్రిటిష్ పాలనలో 'ఇండియన్ చర్చ్ యాక్ట్' ప్రకారం, ఈ సంస్థకు భారీగా భూములు సమకూరాయి.



## బాబు డైరెక్షన్‌లో హైదరాబాద్ అభివృద్ధిని అమరావతికి ..

- ఆంధ్రా వాళ్లంటే మాకు గౌరవం
- నేను వ్యక్తిగతంగా అరికెపూడి గాంధీని అన్నా
- ఆంధ్ర, తెలంగాణ అంటూ చిల్లర రాజకీయం
- ఎక్కడైనా ఆంధ్రా అనే పదం వాడితే అది నాకు, గాంధీకి వ్యక్తిగతం మాత్రమే
- దానం నాగేందర్‌కు గోకుడు ఎక్కువ
- సెటిలర్స్‌ను మా నుండి దూరం చేయాలని ప్రయత్నం
- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

హైదరాబాద్,మహానాడు:

కేసీఆర్,కేటీఆర్,హరీశ్‌రావు ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఇంటి వద్ద సమావేశం అవుదామని అనుకున్నాం.

మిగతా.. 2లో

# అపార నష్టం.. చెప్పలేనంత కష్టం

- పెద్దమనసుతో తెలంగాణను ఆదుకోండి
- ఆ రేట్లతో మరమ్మతులు చేయలేం
- రూ.10,032 కోట్ల నష్టం
- ఎన్డీఆర్‌ఎఫ్‌లో ఉన్న రూ.1350 కోట్లల్లో ఒక్క రూపాయి వాడుకునే పరిస్థితి లేదు
- మేడారం అటవీ ప్రాంతంలో 50 వేల ఎకరాల్లో చెట్లు నేలమట్టం
- కేంద్ర అధికారుల బృందంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్,మహానాడు:

భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన తెలంగాణకు తక్షణమే ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మరోమారు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు ఎలాంటి షరతులు లేకుండా నిధులు విడుదల చేయాలని కోరారు. విపత్తు నిధుల వినియోగం విషయంలో కేంద్రం అమలు చేస్తున్న కఠినమైన నిబంధనలు సడలించాలని అభిప్రాయపడ్డారు.

ఇప్పుడున్న నిబంధనలు చూస్తే.. తెలంగాణ రాష్ట్రం మొత్తం మునిగిపోయినా ఎన్డీఆర్ఎఫ్ లో అందుబాటులో ఉన్న రూ.1350 కోట్లల్లో ఒక్క రూపాయి కూడా రాష్ట్ర ప్రభుత్వం వాడుకునే పరిస్థితి లేదని, ముఖ్యమంత్రి కేంద్ర అధికారుల బృందం దృష్టికి తీసుకెళ్లారు. ఒక కిలోమీటర్ రోడ్డు దెబ్బతింటే, కేవలం ఒక లక్ష రూపాయలు ఖర్చు చేయాలని రేట్లకు నిర్ణయించారని, దీంతో తాత్కాలిక మరమ్మతులు కూడా చేపట్టే పరిస్థితి లేదన్నారు.

రాష్ట్రంలో జరిగిన నష్టంతో పాటు ఇక్కడ అమల్లో ఉన్న ఎస్ఎస్ఆర్ రేట్ల వివరాలను కూడా కేంద్రానికి నివేదిస్తామని, వాటిని పరిశీలించి విపత్తు సాయం అందించాలని ముఖ్యమంత్రి

మిగతా.. 2లో

## ట్రాఫిక్ నియంత్రణకు ట్రాన్స్‌జెండర్లు

- శిక్షణ ఇచ్చి వలంటీర్లుగా నియామకం
- సిటీలో ట్రాన్స్‌జెండర్ల వివరాల సేకరణ
- సీఎం రేవంత్‌రెడ్డి కొత్త ప్రయోగం



హైదరాబాద్,మహానాడు: ట్రాఫిక్ నియంత్రణలో కొత్త ప్రయోగానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. సిటీ పరిధిలో ట్రాఫిక్ నియంత్రించేందుకు ట్రాన్స్ జెండర్ లను వలంటీర్లుగా నియమించుకోవాలని అధికారులకు సూచించారు. ట్రాఫిక్ పోలీస్ విభాగంతో పాటు హెూమ్ గార్డ్స్ ప్రస్తుతం సిటీలో ఈ విధులు నిర్వహిస్తున్నారు. హెూం గార్డ్స్ తరహాలోనే

మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు

# మహానాడు

2

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 14, సెప్టెంబర్ 2024 ||


## ఏచూరికి బాబు నివాళి

న్యూఢిల్లీ, మహానాడు:





సీఎం చంద్రబాబు నాయుడు శుక్రవారం సాయంత్రం ఢిల్లీకి చేరుకున్నారు. ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో దిగిన వెంటనే ఆయనకు టీడీపీ ఎంపీలు స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఆయన నేరుగా సీతారాం ఏచూరి నివాసానికి వెళ్లారు. ఏచూరి పార్థివదేహానికి సీఎం చంద్రబాబుతోపాటు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు,అప్పల నాయుడు, కృష్ణ ప్రసాద్, మాజీ ఎంపీలు కంభంపాటి రామ్మోహన్ రావు, రవీంద్ర కుమార్ శ్రద్ధాంజలి ఘటించారు.



## ప్రతి బాధితుడికి ప్రభుత్వ సాయం అందాల్సిందే

మొదటి పేజీ తరువాయి..

ఎన్యుమరేషన్ ప్రక్రియ పూర్తి అయిన తరువాత ఆర్థిక సాయం పై ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోనుంది. వరదల కారణంగా రూ. 2,13,456 ఇళ్లు నీటమునిగినట్లు ప్రభుత్వం అంచానా వేస్తోంది. ఇందులో ఇప్పటి వరకు 84,505 ఇళ్లలో నష్టం అంచనా లెక్కలు పూర్తి అయ్యాయి.

వేలాది ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు డ్యామేజ్ అయ్యాయి. 2,14,698 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. వీటికి కూడా పరిహారం అందిచనున్నారు. ఎన్యుమరేషన్‌లో రీ వెరిఫికేషన్ జరిపి ప్రతి బాధితుడికి జరిగిన నష్టాన్ని సేకరిస్తున్నామని అధికారులు సిఎంకు వివరించారు.

ఈ సమీక్షలో మంత్రులు వంగలపూడి అనిత, పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, పి. నారాయణ, నాదెండ్ల మనోహర్ తో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేటి నుంచి నాలుగు రోజులు సెలవులు

హైదరాబాద్,మహానాడు:

రేపటినుంచి అంటే శనివారం నుంచి మంగళవారం వరకు వరుసగా ప్రభుత్వ కార్యాలయాలకు, స్కూళ్లకు, కాలేజీలకు సెలవులు రానున్నాయి. రేపు (13) రెండో శనివారం కాగా ఎల్లుండి (14) ఆదివారం. ఇక సోమవారం 15 వ తేదిన ముస్లింల పండుగ మిలాద్ -ఉన్ -నబీ. ఇక 17 మంగళవారం హైదరాబాద్‌లో వినాయక నిమజ్జనం సెలవు దినంగా ప్రభుత్వం ప్రకటించింది. తెలంగాణా వ్యాప్తంగా మొదటి మూడు రోజులూ సెలవు కాగా నాలుగో రోజు వినాయక నిమజ్జనం జరిగే హైదరాబాద్ లో మాత్రమే సెలవు ఉంటుంది. అదేవిధంగా బ్యాంకు ఉద్యోగులకు కూడా మొదటి మూడు రోజుల సెలవు మాత్రమే వర్తిస్తుంది. నిమజ్జనం రోజు బ్యాంకులు యధావిధిగా పనిచేస్తాయి.

## ట్రాఫిక్ నియంత్రణకు ట్రాన్స్‌జెండర్లు

మొదటి పేజీ తరువాయి..

ట్రాన్స్‌జెండర్లకు ఈ విధులు అప్పగించాలని ముఖ్యమంత్రి సూచించారు.

ప్రతి నెలా వారికి కొంత స్టైఫండ్ ఇవ్వాలని, దీంతో వారికి కొంతమేరకు ఉపాధి కల్పించినట్లవుతుందని అన్నారు. అందుకు ఆసక్తిగా ఉన్న ట్రాన్జెండర్ల వివరాలను సేకరించాలని ముఖ్యమంత్రి అధికారులకు ఆదేశించారు.

వారం, పది రోజుల పాటు వారికి అవసరమైన ప్రత్యేక శిక్షణను కూడా అందించాలని చెప్పారు. విధుల్లో ఉండే ట్రాన్జెండర్లకు ప్రత్యేక యూనిఫామ్ కూడా ఉండాలని అధికారులకు సూచించారు.

## కూటమిపై ఐపీఎస్ కుట్ర?

మొదటి పేజీ తరువాయి..

సోషల్‌మీడియా కథనాలు కోడై కూస్తున్నాయి.

జగన్ కోసమే పనిచేసి, ఇప్పుడు వెయిటింగ్‌లో ఉన్న ఓ ఐపీఎస్ అధికారి.. విజయవాడ వరదల్లో జగన్ మీడియాతో కలిసి దారుమైన విష ప్రచారానికి పాల్పడ్డారా? తాను నడిపే ఓ సంస్థలోని, తన ముఖ్య అనుచరులని విజయవాడ పంపించి, వరద బాధితుల ముసుగులో, ప్రభుత్వం పై విషం ఇప్పుడు ఇదే సోషల్‌మీడియాలో హాట్ టాపిక్.

ఇవన్నీ జగన్ మీడియాలో వచ్చేలా ప్లాన్ చేసినట్లు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. సదరు ఐపీఎస్ అధికారి బ్యాచ్ వరదల్లో దిగి వరద బాధితులు లాగా, ప్రభుత్వం పై విషం చిమ్ముతుంటే, జగన్ మీడియా జర్నలిస్ట్ , ఇదే పనిలో వాళ్ళ వెంట తిరుగుతూ షూట్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. సదరు ఐపీఎస్ అధికారి.. మొత్తం తన టీంని, వరద ప్రాంతాల్లో కి పంపించి, బాధితులని రెచ్చగొట్టటం.. జగన్ మీడియా, యూట్యూబ్ చానెల్స్ లో విష ప్రచారం చేశారన్న కథనం సోషల్‌మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. మొదటి రోజు నుంచి వీళ్ళు గ్రౌండ్ లోకి వెళ్లి.. 50 మంది వంద మంది చనిపోయారని, ప్రజలని భయపెట్టేలా వీడియోలు చేశారన్న ప్రచారం జరుగుతోంది. వీళ్ళు అందరూ ఇప్పుడు సాక్ష్యాలతో సహా దొరికిపోయారు. పది రోజులు నిద్రాహారాలు మాని రేయింబవళ్ళు పని చేసిన ప్రభుత్వ యంత్రాంగం పై బురద చల్లటమే లక్ష్యంగా.. ఈ గ్యాంగ్ చేయని ప్రయత్నం చేయలేదన్నది ఆ వార్తా కథనం సారాంశం.

సోషల్‌మీడియాలో తాజాగా చర్చకు వచ్చిన ఈ కథనం పరిశీలిస్తే.. విజయవాడపై ఏ స్థాయిలో కుట్ర జరిగిందో అర్ధమవుతోంది. "కనకదుర్గమ్మ దయ వల్ల మా బెజవాడ కు ఏమీ కాలేదు. అయినా ఇలాంటి ఉన్మాదులపై చంద్రబాబు ప్రభుత్వం నిర్లిప్తంగా ఉందో అర్థం కావడం లేద"ంటూ బెజవాడకు చెందిన నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. దానితోపాటు విజయవాడపై కుట్రకు ప్లాన్ చేసిన ఆ ఐపిఎస్ అధికారి ఎవరన్న చర్చకూ తెరలేచింది.

# అపార నష్టం.. చెప్పలేనంత కష్టం

మొదటి పేజీ తరువాయి..

అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రాష్ట్రంలో అపార నష్టం సంభవించిందని ముఖ్యమంత్రి వివరించారు. ఇప్పటి వరకు వివిధ శాఖల నుంచి అందిన సమగ్ర అంచనాల ప్రకారం రూ.10,032 కోట్ల నష్టం వాటిల్లిందని అన్నారు.

ఇంకా పూర్తి వివరాలు రావాల్సి ఉందన్నారు. తనతో పాటు మంత్రులు, అధికారులు అప్రమత్తంగా వ్యవహరించటంతో భారీగా ప్రాణనష్టం తగ్గిందని చెప్పారు. వేలాది ఇండ్లు దెబ్బతిన్నాయని, లక్షలాది ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందన్నారు. పంట పొలాల్లో బండరాళ్లు, కంకర, మట్టి మేటలు వేయటంతో రైతులు కోలుకోలేనంత నష్టపోయారని చెప్పారు. చాలా చోట్ల రహదారులు, రోడ్లు, కల్వర్టులు, చెర్వులు కొట్టుకు పోవటంతో నష్టం ప్రాథమిక అంచనాలను మించిపోయిందని వివరించారు.

రాష్ట్రంలో వరదలతో వాటిల్లిన నష్టాన్ని పరిశీలించేందుకు వచ్చిన కేంద్ర అధికారుల బృందంతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. శుక్రవారం సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తదితర అధికారులు పాల్గొన్నారు.

ఖమ్మం పట్టణంలో మున్నేరు వాగుతో ఉన్న వరద ముప్పును నివారించేందుకు రిటైనింగ్ వాల్ నిర్మించడమే శాశ్వత పరిష్కారమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి కేంద్రం తగినన్ని నిధులు కేటాయించేలా చూడాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తనవంతుగా నిధుల వాటాను భరించేందుకు సిద్ధంగా ఉందన్నారు.

రాకాసి తండా, సత్యనారాయణ తండాతో పాటు లోతట్టు



ప్రాంతాల్లో ఉన్న తండాల ప్రజలను సమీపంలో సురక్షితంగా ఉండే ప్రాంతంలో ఇళ్లను కేటాయిస్తామని చెప్పారు. ఇండ్ల నిర్మాణాలకు అవసరమైన సాయం అందించాలని కేంద్రాన్ని కోరుతున్నామన్నారు. వరదలు, ప్రకృతి విపత్తులు సంభవించిన తర్వాత ఆదుకోవటం కంటే, నివారించే చర్యలపై ఎక్కువ దృష్టి సారించాలని ముఖ్యమంత్రి అన్నారు. వర్షపాతం, హీట్ వేవ్ లాంటి వాతావరణ, పర్యావరణానికి సంబంధించిన విపత్తులపై వీలైనంత ముందుగా హెచ్చరికలు జారీ చేసేలా ఏర్పాట్లపై ఎక్కువగా దృష్టి సారించాలని కేంద్ర బృందానికి ముఖ్యమంత్రి సూచించారు.

భవిష్యత్తులో వరదలు వచ్చినప్పుడు ఆదుకునేందుకు, తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఉన్నపోలీసు బెటాలియన్లను ఉపయోగించుకుంటామని, సీఎం తన ఆలోచనలను కేంద్ర బృందంతో పంచుకున్నారు. ప్రతి బెటాలియన్లో ఎంపిక చేసిన వంద మందికి ప్రత్యేక శిక్షణను అందిస్తామని అన్నారు. వారికి అవసరమైన పరికరాలు, శిక్షణ, నైపుణ్యం నేర్పేందుకు ఎన్డీఆర్ఎఫ్ సాయం కోరుతున్నామని అన్నారు.

మేడారం అటవీ ప్రాంతంలో ఇటీవల దాదాపు 50 వేల ఎకరాల్లో చెట్లు నేలమట్టమైన సంఘటన సమావేశంలో చర్చకు వచ్చింది. అటవీ ప్రాంతంలో జరిగినందున ఎలాంటి ముప్పు వాటిల్లలేదని, మైదాన ప్రాంతంలో జరిగితే భారీ ప్రమాదం వాటిల్లేదని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

దేశంలో ఇప్పటివరకు ఇలాంటి సంఘటన జరిగినట్లు తమ దృష్టికి రాలేదని కేంద్ర బృందం అభిప్రాయపడింది. అందుకే కేంద్రం నుంచి నిపుణుల బృందాన్ని పంపించి శాస్త్రీయంగా అధ్యయనం చేయించాలని ముఖ్యమంత్రి కోరారు. అలాంటి సంఘటనలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా పరిశీలించాలని సూచించారు.

ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్ర అధికారుల బృందం రెండు బృందాలుగా విడివడి రెండు రోజులుగా ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల్లో పర్యటించింది. భారీ వర్షాలతో వరదలతో దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించింది. ఎన్డీఎంఏ సలహాదారు కల్నల్ కేపీ సింగ్ సారధ్యంలో ని ఈ బృందంలో కేపీ సింగ్ తో పాటు శాంతినాథ్ శివప్ప, మహేష్ కుమార్, నాయల్ కాన్సన్, రాకేష్ మీనా, శశివర్ధన్ రెడ్డి ఉన్నారు.

## బాబు డైరెక్షన్‌లో హైదరాబాద్ అభివృద్ధిని అమరావతికి..

మొదటి పేజీ తరువాయి..

ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను, మాజీ మంత్రులను హౌస్ అరెస్టులు చేశారు.ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఇంటికి వెళ్దామని నేను, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు బయలుదేరాము. మమ్మల్ని హౌస్ అరెస్ట్ చేశారు.

నాపై ఇంటిపై దాడికి పోలీసులు ఎందుకు అనుమతి ఇచ్చారు? స్వయంగా రేవంత్ రెడ్డి పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేయండని చెప్పారు. నాపై హత్యాయత్నం చేశారు. తెలం గాణలో ఎమ్మెల్యేకు రక్షణ లేకపోతే ఎట్లా? నేను చేసిన తప్పు ఏంటి? అరికెపూడి గాంధీ భాషను శేరిలింగంపల్లి ప్రజలు గమనించాలి.

స్వయంగా అరికెపూడి గాంధీ నేను బిఆర్ఎస్ ఎమ్మెల్యే అని చెప్తున్నారు. అరికెపూడి గాంధీ భాషను సమాజం అంగీకరిస్తుందా? నేను వుండే విల్లాలో మొత్తం 69 కుటుంబాలు ఉంటాయి. అదే విల్లాలో ఏపీ మంత్రి నారాయణ, ఎమ్మెల్యేలు ఉంటారు. నా విల్లాపై దాడి చేసి సెక్యూరిటీ గేట్లు పగులగొట్టారు. గాంధీ రౌడీయిజం చూడటానికి మీకు ఓట్లు వేశారా?

గాంధీ నా ఇంటికి వచ్చి చేసింది ఏం లేదు. గాలికి పగిలిపోయే నా గేట్లు పగలగొట్టి వెళ్లిపోయారు. మా నాయకుడు కేసీఆర్ సంస్కారం నేర్పించారు. కరీంనగర్ నుండి నేను హైదరాబాద్ వచ్చానని అరికెపూడి గాంధీ అన్నారు. నేను బిఆర్ఎస్ ఎమ్మెల్యేను అని గాంధీ అంటారు. కానీ ఇంటి చుట్టూ కాంగ్రెస్ ఫ్లెక్సీలు ఉంటాయి. నేను వ్యక్తిగతంగా అరికెపూడి గాంధీని అన్నాను. ఆంధ్రా వాళ్ళు అంటే మాకు గౌరవం ఉంది. చిల్లర రాజకీయాల కోసం ఆంధ్రా, తెలంగాణ అంటూ రెచ్చగొడుతున్నారు.

హైడ్రా పేరుతో రేవంత్ రెడ్డి ప్రజలను భయపెడుతున్నారు. రేవంత్ రెడ్డి కుట్రతో హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. రేవంత్ రెడ్డి చంద్రబాబు డైరెక్షన్ లో హైదరాబాద్ అభివృద్ధిని అమరావతికి తరలిస్తున్నారు. రేవంత్ రెడ్డి కౌశిక్ రెడ్డి

స్థాయికి దిగిపోయారు. కాంగ్రెస్ మంత్రులు కౌశిక్ రెడ్డి స్థాయికి దిగిపోయారు. రేవంత్ రెడ్డికి ఇక నుండి కేసీఆర్, కేటీఆర్,హరీష్ రావు అవసరం లేదు. కౌశిక్ రెడ్డి రేవంత్ రెడ్డితో కాంప్రమైజ్ కావడానికి సిద్ధంగా లేదు.

బిఆర్ఎస్ తెలంగాణలో అధికారంలోకి రావడం కోసం కొట్లాడుతా.కేసీఆర్ హయాంలో హైదరాబాద్ నగరంలో ఇలాంటి పరిస్థితులు వచ్చాయా? కేసీఆర్,తెలంగాణ లేకపోతే రేవంత్ రెడ్డి సీఎం కుర్చీలో కూర్చునేవారా? రేవంత్ రెడ్డి అవాకులు చెవాకులు బంద్ చేయాలి.

మీ రౌడీయిజాన్ని ప్రజలు చూశారు. నిన్న హరీష్ రావును అరెస్టు చేసి షాద్ నగర్ కు తీసుకువెళ్లారు. బిఆర్ఎస్ పార్టీ నేతలపై ప్రభుత్వం దౌర్జన్యం చేస్తోంది. పోలీసు రాజ్యంతో ప్రభుత్వాన్ని నడపలేరు. ఆరు గ్యారెంటీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ నేతలు రోడ్ల మీద తిరిగే పరిస్థితి ఉండదు. నాకు అండగా నిలిచిన బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్,కేటీఆర్,హరీష్ రావు కార్యకర్తలకు ధన్యవాదాలు. హైకోర్టు తీర్పు తర్వాత పార్టీ మారిన ఎమ్మెల్యేలు గజగజ వణుకుతున్నారు. పది నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం పక్కా. కేసీఆర్ పెట్టిన భిక్షతో, పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలు అయ్యారు. ఇప్పటికైనా సిగ్గు,శరం ఉంటే పార్టీ మారిన ఎమ్మెల్యేలు రిజైన్ చేయాలి.

నేను అడిగిన ప్రశ్నలకు అరికెపూడి గాంధీకి ఎందుకు భయం? పీఏసీ చైర్మన్ గా బిఆర్ఎస్ పార్టీ హరీష్ రావు పేరును ఇచ్చింది. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ను కాపాడుకునేందుకు మేము దాడులు చేయడం లేదు. దానం నాగేందర్ కు గోకుడు ఎక్కువ ఉంది. దానం నాగేందర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఎన్నికలకు రావాలి.

నేను సెటిలర్స్ అనే పదం ఎక్కడా వాడలేదు. నేను ఎక్కడైనా ఆంధ్రా అనే పదం వాడితే అది నాకు గాంధీకి వ్యక్తిగతం మాత్రమే. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఆంధ్రా సెటిలర్స్ ను మంచిగా చూసుకున్నారు. ఎన్నికల్లో ఆంధ్రా సెటిలర్స్ బిఆర్ఎస్ పార్టీ వెంట ఉన్నారు. సెటిలర్స్ ను మా నుండి దూరం చేయాలని ప్రయత్నం చేస్తున్నారు.

## వైసీపీలో 'మామా అల్లుళ్ల' పంచాయతీ

మొదటి పేజీ తరువాయి..

బాలినేని వ్యవహారశైలి జగన్‌కు పూర్తి విరుద్ధం. బాలినేనికి అన్ని పార్టీల్లోనూ ఆత్మీయ మిత్రులున్నారు. ఒకరకంగా ఆయన రాజకీయాల్లో అజాతశత్రువు. పార్టీలకు అతీతంగా పనులుచేసే ఆయనకు, ఎన్నికల సమయంలో ఇతర పార్టీ నేతలు కూడా విరాళాలు ఇస్తారన్నది బహిరంగ రహస్యం.

అలాంటి బాలినేని తన అల్లుడైన జగన్‌ను నమ్ముకుని, ఆర్థికంగా పూర్తిగా నష్టపోయారు. చివరకు ఆయన కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునే, వైజాగ్‌లోని క్వారీని కూడా ఎన్నికల ముందు జగన్ తీసేసుకున్నారు. ఎన్ని ల్లో ఇస్తానన్న నిధులు కూడా ఇవ్వకుండా చేతులెత్తేసిన అల్లుడు జగన్‌పె,ట్క బాలినేని పీకల్లోతు కోపంతో ఉన్నారు.

ఈ నేపథ్యంలో గుంటూరు సబ్‌జైల్లో ఉన్న మాజీ ఎంపి నందిగం సురేష్‌ను పరామర్శించిన జగన్, సాయంత్రానికి బాలినేనిని పిలిపించారు. అంతకుముందు జగన్‌ను కలిసేందుకు ఎన్నిసార్లు ప్రయత్నించినా ఫలితం లేదు. ఈలోగా బాలినేని జనసేనలోకి వెళుతున్నారన్న ప్రచారం మీడియాలో ఉధృతంగా రావడంతో, జగన్ తన మామ బాలనేనిని తాడేపల్లికి పిలిపించారు.

ఆ సందర్భంగా.. నువ్వు, పెద్దిరెడ్డి, బొత్స జిల్లా అధ్యక్షులుగా పనిచేయండి అని కోరినప్పుడు బాలినేని తన అల్లుడు జగన్‌పై విరుచుకుపడినట్లు తెలిసింది.

నువ్వు వద్దు.. నీ పార్టీ వద్దు. నా లెక్క నాకు ఇచ్చెయ్. నిన్ను నమ్మి అంతా నష్టపోయాం. అప్పుడు మేం చెప్పినా నువ్వు వినలేదు. నన్ను కాదని మంత్రి పదవి ఇచ్చినోళ్లు ఇప్పుడెక్కడున్నారు? అందరినీ నాశనం చేశావు. నీ వల్ల నేను ఇల్లు అమ్ముకున్నా. వైజాగ్‌లో తీసుకున్న నా క్వారీ లెక్క నాకు ఇచ్చెయ్. ఇప్పుడు నా పరిస్థితి బాగోలేదు. నాకు నువూ వద్దూ.. నీ పార్టీ వద్దు అని నిర్మొహమాటంగా చెప్పినట్లు సమాచారం.

అన్నీ విన్న జగన్.. మామా నేనూ బాగా నష్టపోయా. అప్పుల పాలయ్యా. నా దగ్గరా డబ్బు లేదు. వచ్చే ఎన్నికల్లో నేను ఎవరికీ డబ్బులివ్వను. అయినా నాలుగేళ్లు ఓపిక పట్టు. మళ్లీ మనమే వస్తాం. ఈరోజు గుంటూరులో వచ్చిన జనాలను చూశావా? జనం మనవైపే ఉన్నారు. రేపు ఎన్నికలు పెట్టినా మనమే వస్తాం . వాళ్ల పార్టీలో ఎంత అసంతృప్తి ఉందో నువ్వే చెప్పు. చంద్రబాబు ఎవరికీ పదవులివ్వడు. ట్రాన్సఫర్లలో ఎమ్మెల్యేల మాట చెల్లడం లేదని ఎమ్మెల్యేలు రగిలిపోతున్నారు. మనం అట్ల చేశామా? ఆ పార్టీని మనమేం చేయనవసరం లేదు. అదే వీకయిపోతుంది. నేను వచ్చే నెల నుంచి మళ్లీ రాష్ట్రంలో తిరుగుతా. మీలాంటి సీనియర్లంతా జిల్లా అధ్యక్ష బాధ్యతలు తీసుకోండి. తర్వాత మిమ్మల్ని నేను చూసుకుంటా'నని కూల్‌గా చెప్పారట.

దానితో తన డబ్బు తనకు రాదన్న ఆగ్రహంతో రగిలిపోయిన బాలినేని.. అక్కడున్న కుర్చీని విసిరేసి, విసురుగా బయటకు వెళ్లారట. బయట ఉన్న జగన్ పీఏ కెఎన్ఆర్.. సార్ రేపు జిల్లాల మీటింగు ఉంది. మీరు రావాలి అని చెప్పడంతో, మండిపోయిన బాలినేని.. ఇప్పుడే మీవాడికి చెప్పా. నాకు మీరూ వద్దు. మీ పార్టీ వద్దు అని వెళ్లిపోయారు.

తర్వాత సజ్జల ఆయనను బుజ్జగించేందుకు చేసిన ప్రయత్నాలు కూడా ఫలించలేదు. మీరంతా వందల కోట్లు సంపాదించి.. మిమ్మల్ని నమ్ముకున్న మమ్మల్ని రోడ్డున పడేశారని ఆగ్రహం వ్యక్తం చేశారట. తర్వాత మళ్లీ ఫోను చేసి, నీ నిర్ణయం కోసమే జిల్లాల మీటింగ్ వాయిదా పడిందని సమాచారం ఇచ్చారని తెలిసింది.

అయితే జగన్‌వ్యవహారశైలిపై బాలినేనికి పీకల్లోతు కోపం ఉన్నప్పటికీ, ఆయన ఇప్పట్లో వైసీపీని వీడే అవకాశం లేదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వారిద్దరి మధ్య ఈ పంచాయతీ నిరంతరం నడుస్తుంటుందని, అల్లుడిపై మామ అలగడం మామూలేనని, బాలినేని సమర్ధత జగన్‌కు తెలుసని పార్టీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. నిజానికి బాలినేనికి అన్ని పార్టీల నుంచి ఆహ్వానం ఉంది. అయినప్పటికీ బాలినేని జనసేనకు వెళ్లకపోవచ్చని, అది బాలినేనికి గిట్టని సుబ్బారెడ్డి వర్గం చాలాకాలం నుంచి, మీడియాలో చేస్తున్న ప్రచారమేనంటున్నారు.

## శభాష్.. రేవంత్!

### ట్రాన్స్‌జెండర్లకు ట్రాఫిక్ బాధ్యతల ఆలోచన భేష్

(సుబ్బు)

ఉపాయం లేనివాడిని ఊరినుంచి వెళ్లగొట్టమని పెద్దల సామెత. ఇప్పుడు గ్రేటర్ హైదరాబాద్‌లో ట్రాన్స్‌జెండర్లకు గౌరవ వేత నం ఇచ్చి, వారిని ట్రాఫిక్ వలంటీర్లుగా నియమించినట్లు! అసలు ఇలాంటి ఆలోచన రావడమే అద్భుతం.

నిజమే. ఒక ఐడియా జీవితాలను మార్చేస్తుంది. అది ఐడియా కంపెనీ స్లోగన్ అనుకుంటే తప్పులో కాలేసినట్లే. . ఎందుకంటే.. ట్రాన్సుజెండర్లు హైదరాబాద్ ట్రాఫిక్ చౌస్తాల దగ్గర చేసే రచ్చ అంతా ఇంతా కాదు. ఇక షాపుల నుంచి చప్పుట్లు కొడుతూ, డబ్బులు వసూలు చేసే తీరుతో వచ్చే ఇబ్బందులూ అన్నీ ఇన్నీ కావు. ముఖ్యంగా ఇళ్లలో జరిగే శుభకార్యాల సందర్భంలో, వాళ్లు చేసే యాగీ చెప్పనక్కర్లేదు. వేల రూపాయలు డిమాండ్ చేసి, అవి ఇచ్చే వరకూ అక్కడి నుంచి కదలని దృశ్యాలు ఎప్పటికీ హైదరా'బాధే'. అప్పట్లో తార్నాకలో మర్రి చెన్నారెడ్డి ఇంటి వద్ద ట్రాన్స్‌జెండర్లు చేసిన రచ్చ ఆతరం వారికి ఇంకా గుర్తే. ఇక మిగిలినవారెంత?

అలాంటి దారితప్పిన సమాజాన్ని ఒక దరికి చేర్చి, వారికి జీవనోపాధి కల్పించాలన్న రేవంత్ ఆలోచన అభినందిచదగ్గదే. అందుకోసం వారికి హోంగార్డుల మాదిరిగా శిక్షణ ఇచ్చి, ట్రాఫిక్ వలంటీర్లుగా మార్చాలన్న ఆలోచన స్వాగతించదగ్గదే. అది ఎంతవరకూ సక్సెస్ అవుతుందన్నది పక్కనపెడితే.. అసలు దారి తప్పిన అలాంటి మూడవ సమాజాన్ని, బాధ్యతాయుతమైన





వక్తులుగా తీర్చిదిద్దాలన్న సంకల్పమే గొప్పది. అంతా ముఖ్యమంత్రులవుతారు. కానీ గొప్ప ఆలోచనలు మాత్రం కొద్దిమందికే వస్తాయి. అందుకే శభాష్ ..రేవంత్!

స్వాతంత్ర్య భారత దేశ చరిత్రలోనే తొలిసారిగా ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం, వారి కోసం ప్రత్యేకంగా ప్రభుత్వ నియామకాల ప్రక్రియను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.ట్రాన్స్‌జెండర్ల విషయంలో ఇంతటి కీలకమైన అడుగు భారతదేశంలోనే కాదు ప్రపంచంలోనే ఎక్కడా లేదు.

ఇది పాలనలో సృజనాత్మకమైన ఆలోచనకు ఉత్తమ ఉదాహరణ. రెండు కీలకమైన సమస్యలను ఏకకాలంలో పరిష్కరించే ప్రయత్నం.

భారతదేశంలోని అయిదు పెద్ద నగరాల్లో హైదరాబాద్‌లోనే అతి తక్కువ ట్రాఫిక్ జామ్ సమస్య ఉంది. ముఖ్యమంత్రి తీసుకున్న చర్యతో, ఈ సమస్య మరింతగా తగ్గి ట్రాఫిక్ తగ్గింపునకు ఉత్తమ ఉదాహరణగా మారేందుకు దోహదపడుతుంది.

ట్రాన్స్‌జెండర్ల గుర్తింపు, నియామకం, శిక్షణ తర్వాత, ఈ ట్రాన్స్‌జెండర్ బృందాలు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులకు అండగా నిలుస్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ ప్రగతిశీలక చర్య ఆడ, మగా, ట్రాన్స్‌జెండర్ అనే వివక్ష లేదనేందుకు అత్యుత్తమ ఉదాహరణగా నిలుస్తోంది.

అంతేకాదు. వారిని సమాజంలో తలెత్తుకుని తిరిగే ఉత్తమ పౌరులుగా మారుస్తుంది. యాచన చేస అందరి ఛీత్కారాలతో బతికే కంటే, కష్టపడి సంపాదించే దాంట్లో ఉన్న ఆత్మగౌరవంలో వచ్చే కిక్కే వేరు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com


డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 14, సెప్టెంబర్ 2024 ||




## ఘోర బస్సు ప్రమాదంపై చంద్రబాబు దిగ్భ్రాంతి

- మృతి చెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి 5 లక్షలు ఎక్స్ గ్రేషియా



అమరావతి, మహానాడు: చిత్తూరు జిల్లా మొగలిఘాట్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో 7 గురు మృతి చెందడంపై సీఎం చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తిరుపతి నుంచి బెంగుళూరు వెళ్తున్న ఆర్టీసీ బస్సు లారీ నీ ఢీకొన్న ఘటనలో, 7 గురు ప్రాణాలు కోల్పోగా... పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై ఆరా తీసిన సీఎం....సహాయక చర్యలు, బాధితులకు అందుతున్న వైద్య సాయంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలియ జేశారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని అని తెలిపారు. శుక్రవారం చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం మొగిలి ఘాట్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటన లో మృతి చెందిన కుటుంబాలకు, రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఒక్కొక్కరికి 5 లక్షలు ఎక్స్ గ్రేషియాను ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు.



## మొదటిసారి కృష్ణా జలాలతో నిండిన గండికోట జలాశయం

- ప్రభుత్వ సూచన ప్రకారం కెనాల్‌లో పూడికలు, రిజర్వాయర్ డ్యాం గేట్ పనులు పూర్తి చేయడంతో కడప,అన్నమయ్య జిల్లాల్లో మూడు లక్షల ఎకరాలకు సాగునీరు
- నిండుకుండలా మారనున్న 150 చెరువులు
- ప్రతి రైతుకు చివరి ఆయకట్టు వరకు నీరు
- మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి

విజయవాడ,మహానాడు:

ఈ సంవత్సరం రాయలసీమలో వర్షపాతం తక్కువ ఉన్నప్పటికీని ఎగువ కృష్ణ పరివాహక ప్రాంతం నుండి భారీగా శ్రీశైలం రిజర్వాయర్ నుండి ప్రవాహం వచ్చినందున వల్లనా 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న గండికోట రిజర్వాయర్‌కు వరద నీటిని తీసుకువచ్చి 25.5 టీఎంసీలతో నింపడం జరిగిందని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.

మంత్రి మాట్లాడుతూ... జలాశయం నిర్మాణం పూర్తయిన తర్వాత పూర్తి సామర్థ్యం (26.8) గాక 25.5 టిఎంసి మేర నీటిని నిల్వ చేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం మాని, 2012లో పూర్తి చేసుకున్న గండికోట జలాశయం 2013 -14 లో కేవలం 3 టీఎంసీల నీటితో నిండాగ నాటినుండి నేటి వరకు పెన్నా క్యాచ్ మెంట్ తో వచ్చిన 80 శాతం నీటి ద్వారానే గండికోట దానికి అనుబంధం గా ఉన్న రిజర్వాయర్లు అయినటువంటి మైలవరపు చిత్రావతి, పైడిపాలెం, సర్వ సాగర్, వావికొండ జలాశయాలను నింపడం జరుగుతుందని, మిగిలిన 20 శాతం కృష్ణ జలాలతో నింపుతున్నామని తెలిపారు.

ప్రభుత్వం ఇచ్చిన సూచనలతో ద్వారా నిత్యం అధికారులు పర్యవేక్షిస్తున్నందున మొదటిసారి కృష్ణా జలాలు గండికోట రిజర్వాయర్లు నింపడం జరిగిందని, అంతేకాకుండా కడప జిల్లా కు 40 టిఎంసిలు శ్రీశైలం జలాశయం వరద నీటిని తీసుకోవడం ద్వారా కడప జిల్లాలో ఉన్నటువంటి జిఎన్ ఎస్ఎస్, తెలుగు గంగా ప్రాజెక్టు సంబంధించిన 9 రిజెర్వేయర్లను అక్టోబర్ 30 నాటికి కృష్ణా జలాలతో పూర్తిగా నింపడం జరుగుతుందని తెలిపారు.

అన్ని రిజర్వాయర్లు కెపాసిటీ 72 టీఎంసీలు ఉందని ఇంత పెద్ద ఎత్తున కృష్ణా జలాల నీటిని మళ్లించి, నీటి నింపడం కూడా ఇదే మొదటి సారి అని వెల్లడించారు.

అదే విధంగా ప్రభుత్వ సూచన ప్రకారం కెనాల్ లో ఉన్న పూడిక పనులు , గేట్ పనులు పూర్తి చేయడం జరిగిందని తద్వారా ఈ ఖరీఫ్ సీజన్ నందు ఉమ్మడి కడప,అన్నమయ్య జిల్లాల్లో మూడు లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తూ ఖరీఫ్ రైతుల సాగు చేసేందుకు వీలు కల్పించడం జరిగిందని పేర్కొన్నారు.

అంతేకాకుండా కడప జిల్లాలో ఉన్న 150 చెరువులను కూడా నీటితో నింపడం జరిగిందని తెలిపారు. ప్రతి రైతుకు చివరి ఆయకట్టు వరకు నీరు అందించడం జరుగుతుందని మంత్రి తెలిపారు.



## దేశంలో కొత్తగా మరో 10 వందేభారత్ రైళ్లు

- ఈనెల 15న ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభం

న్యూఢిల్లీ, మహానాడు:

ఈ నెలలోనే మరో 10 వందేభారత్ రైళ్లు పట్టాలపై పరుగులు పెట్టనున్నాయి. టాటానగర్-పాట్నా, వారణాసి-దియోఘర్, రాంచీ-గొడ్డ, దుర్గ్-విశాఖపట్నం, టాటానగర్-బెర్హంపూర్ (ఒడిశా) రూర్కెలా-హౌరా, హౌరా-గయా, ఆగ్రా-వారణాసితో సహా కీలక మార్గాల్లో కనెక్టివిటీని మరింత విస్తరించనున్నారు. రైల్వే వ్యవస్థను ఆధునీకరించే క్రమంలో భాగంగా ఈ కొత్త రైళ్లను ప్రవేశ పెడుతున్నారు. ఈనెల 15న ప్రధాని మోదీ ఈ ట్రైన్లను వర్చువల్గా ప్రారంభిస్తారు.

## రోగి ఫోన్ చూస్తుండగానే మెదడులోని కణితిని తొలగించిన యూపీ వైద్యులు

ఉత్తరప్రదేశ్, మహానాడు:

ఉత్తరప్రదేశ్‌లోని కళ్యాణ్ సింగ్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ వైద్యులు అవేక్ క్రానియోటమీ అనే టెక్నిక్‌తో హరిశ్చంద్ర అనే 56 ఏళ్ల వ్యక్తి మెదడులోని కణితిని తొలగించారు. ఈ విధానంలో ఆపరేషన్ జరిగే భాగానికే మత్తు ఇస్తారు. శస్త్రచికిత్స సమయంలో రోగి మెలకువగా ఉండి ఫోన్ ను చూసుకుంటూ కాళ్లను కదిలిస్తూ ఉన్నాడు. ఈ టెక్నిక్ చేతులు, కాళ్ల పని తీరును నియంత్రించే నరాలకు హాని కలగకుండా కణితిని తీసేందుకు దోహదపడుతుంది.



## వయోవృద్ధుల సంక్షేమానికి 'పెద్దకొడుకు మోదీ' ఆపన్నహస్తం

- 70 ఏళ్లు దాటిన అన్నివర్గాల వారందరికీ రూ.5లక్షల వరకు ఆరోగ్య బీమా
- పేద, ధనిక తేడాలేకుండా 6కోట్ల మంది సీనియర్ సిటిజన్లకు లబ్ధి
- ఈ పథకంపై వచ్చే రెండేళ్లలో రూ.3,437 కోట్లు ఖర్చుచేయనున్న కేంద్రం
- తెలంగాణ నుంచి అదనంగా మరో 10 లక్షల మంది సీనియర్ సిటిజన్లకు లబ్ధి
- తెలుగు రాష్ట్రాల్లో గణనీయంగా పెరిగిన లబ్ధిదారుల సంఖ్య
- 70 ఏళ్లు దాటిన వయోవృద్ధులందరికీ,ఈ పథకం కోసం ప్రత్యేక గుర్తింపు కార్డు
- ఇప్పటికే ఆయుష్మాన్ పరిధిలో ఉన్న కుటుంబాల్లోని 70 ఏళ్లు దాటిన వయోవృద్ధులకు అదనంగా ఏడాదికి రూ.5లక్షల టాప్-అప్ కవర్
- కేంద్రం నిర్ణయంతో వయోవృద్ధుల్లో హర్షం
- వయోవృద్ధులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నప్రధానమంత్రికి ధన్యవాదాలు
- కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి

హైదరాబాద్, మహానాడు:

వృద్ధుల సంక్షేమానికి గొప్ప ఉపశమనం కల్పిస్తూ,ఓ కుటుంబ పెద్దగా, ఓ పెద్దకొడుకుగా నరేంద్రమోదీ తీసుకున్న నిర్ణయం యావద్భారతం మన్ననలను అందుకుంటోంది. దీంతో కోట్లాది వృద్ధులు మోదీని ఆశీర్వదిస్తున్నారు. ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన (PMJAY) పథకాన్ని అప్‌డేట్ చేసి.. 70 ఏళ్లు దాటిన అన్నివర్గాల వయోవృద్ధులందరికీ రూ.5లక్షల వరకు వైద్య బీమా అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ముఖ్యంగా వృద్ధుల్లో వయసు పెరిగేకొద్దీ తరచుగా అనేక వ్యాధుల బారిన పడుతుంటారు. అటువంటి పరిస్థితుల్లో అనేక కారణాలతో వృద్ధులకు సరైన చికిత్స పొందలేరు. అలాంటి సమయంలో ఈ పథకం కింద ప్రభుత్వం ఎంపికచేసిన అన్ని ప్రముఖ ఆసుపత్రుల్లో ఉచితంగా నాణ్యమైన వైద్యాన్ని పొందవచ్చు. కొన్ని వ్యాధుల చికిత్స చాలా ఖరీదైనదిగా ఉంటుంది. అలాంటి పరిస్థితుల్లో ఈ పథకం ఎంతో మేలు చేస్తుంది. పెద్ద, లేక చిన్న వ్యాధి వచ్చినా ఉచితంగా వైద్యం చేయించుకునే అవకాశం ఈ పథకం ద్వారా కల్పించనున్నారు.

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం.. దేశ సమగ్రాభివృద్ధిలో వయోవృద్ధుల సంక్షేమానికి సరైన ప్రాధాన్యతను కల్పించే దిశగా తీసుకున్న నిర్ణయం అనడంలో సందేహం లేదు.

ఇప్పటికే దేశంలో యువత, మహిళలు, పేదలు, రైతుల



సాధికారతకు ఓ పెద్దన్నలా అండగా నిలుస్తున్న ప్రధాని మోదీ తాజాగా వయోవృద్ధులకు పెద్దకొడుకుగా వారి సంక్షేమం కోసం కీలక ముందడుగు వేశారు.

ప్రస్తుత ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన (AB PMJAY) పథకంలో అర్హత కలిగిన కుటుంబాలు 12 కోట్లు ఉండగా.. ఈ కుటుంబాల్లోని 45.83 కోట్ల మంది లబ్ధిదారులు ఇప్పటికే ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందుతున్నారు.

తెలంగాణ రాష్ట్రంలోనూ దాదాపు 30 లక్షల కుటుంబాలు, ఇందులోని దాదాపు 1.15 కోట్ల మంది ప్రజలు ఈ పథకంలో లబ్ధిదారులుగా ఉన్నారు. జూలై 2024 వరకున్న లెక్కల ప్రకారం.. తెలంగాణలో 17.2 లక్షల ట్రీట్‌మెంట్లకు రూ.3,626 కోట్ల విలువైన వైద్యసేవలు లబ్ధిదారులు PMJAY పథకంలో భాగంగా పొందారు.

అయితే.. ఇన్నాళ్లుగా ఈ పథకం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారికి(BPL)మాత్రమే వర్తిస్తోంది. ఈ పథానికి పలు మార్పులు చేసి.. కుల, మత, ప్రాంత, పేద, ధనిక అనే తేడా ల్లేకుండా వయోవృద్ధులు అందరికీ వర్తింపజేయాలని భావించి కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. 70 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న సీనియర్ సిటిజన్‌లందరూ కుటుంబ ప్రాతిపదికన సంవత్సరానికి రూ.5 లక్షల వరకు కవరేజీ పొందనున్నారు.

తాజాగా తీసుకొచ్చిన మార్పులతో లబ్ధిదారుల సంఖ్య మరింతగా పెరగనుంది. కాగా, ఇప్పటికే ఆయుష్మాన్ పరిధిలో ఉన్న కుటుంబాల్లోని 70 ఏళ్లు దాటిన వయోవృద్ధులకు అదనంగా ఏడాదికి రూ.5లక్షల టాప్-అప్ కవర్ అందించనున్నారు.

అందరు అర్హులైన లబ్ధిదారులకు ప్రత్యేకమైన గుర్తింపు కార్డును ఈ పథకంలో భాగంగా అందిస్తారు. ఇందుకోసం వచ్చే రెండేళ్లలో రూ.3,437 కోట్లను కేంద్ర ప్రభుత్వం ఖర్చుచేయనుంది. పథకం పరిధిని విస్తరించడంతో.. 70 ఏళ్లు, పైబడిన 6 కోట్ల మంది (4.5 కోట్ల కుటుంబాలు) లబ్ధిదారులు ఈ పథకం ప్రయోజనాన్ని పొందనున్నారు. పథకానికి మార్పులు చేయడం ద్వారా.. 2.72 కోట్ల లబ్ధిదారులు (1.96 కోట్ల కుటుంబాలు) అదనంగా ప్రయోజనాలు పొందేందుకు అర్హత పొందారు. ఇందులో తెలంగాణ నుంచి దాదాపు 10 లక్షల మంది లబ్ధిపొందనున్నారు.

### వృద్ధాప్యంలో విశ్వాసం

ఈపథకం సీనియర్ సిటిజన్స్‌లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతోంది. కుటుంబ బాధ్యతల నేపథ్యంలో.. సొంత కొడుకులు, కూతుళ్లు ఉపాధి కోసం.. తల్లిదండ్రులను వదిలి దూరంగా వివిధ ప్రాంతాలకు వలస వెళ్లారు, వివిధ దేశాల్లో నివసిస్తున్నారు. కుటుంబ పెద్దలు, వయోవృద్ధుల ఆరోగ్య సంరక్షణ కొరకు నరేంద్ర మోదీ తీసుకొచ్చిన ఈ పథకం ద్వారా పెద్దల్లో ఆత్మవిశ్వాసం నింపి వారికి ఆర్థికంగా అండగా, మానసికంగా మరింత ధైర్యాన్నిస్తుంది. అంతేకాకుండా సొంత కుటుంబసభ్యుల ద్వారా నిర్లక్ష్యానికి గురవుతున్న సీనియర్ సిటిజన్స్‌కు మోదీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం కొండంత ధైర్యాన్ని ఇచ్చినట్లయింది.

మోదీ ప్రభుత్వం తెచ్చిన AB PMJAY తమ ఆరోగ్య సంరక్షణకు భరోసానిస్తే, ప్రధాన మంత్రి భారతీయ జనఔషధి పరియోజన (PMBJP) కేంద్రాల ద్వారా 90% వరకు డిస్కౌంట్‌తో అతితక్కువ ధరలకు మందులను పొందుతూ.. ఎవరిపైనా ఆధారపడకుండా మరింత నిశ్చింతగా జీవనం సాగించవచ్చని వయోవృద్ధుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

మరోవైపు ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద 5 కిలోల వరకు ఆహార ధాన్యాలు అందిస్తుండడం తమ జీవితాలకు మోదీ ఇచ్చిన గ్యారంటీ అని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. దేశంలోని 70 ఏళ్లు, ఆ పైబడిన వయసు కలిగిన సీనియర్ సిటిజన్లందరికీ ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకాన్ని వర్తింపజేసినందుకు గానూ ప్రధానమంత్రి నరేంద్రమోదీకి తెలుగు రాష్ట్రాల్లోని సీనియర్ సిటిజన్ల తరఫున కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఇండోర్ తరహాలో క్లీన్ సిటీగా గ్రేటర్

- చెర్లపల్లి రైల్వే స్టేషన్ అప్రోచ్ రోడ్లను అభివృద్ధి చేయాలి
- జీహెచ్ఎంసీ పరిధిలో రోడ్లు, ఫుట్ పాత్‌ల అభివృద్ధి, క్లీనింగ్, ఇతర పనుల్లో పురోగతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష



హైదరాబాద్,మహానాడు:

గ్రేటర్ హైదరాబాద్‌ను ఇండోర్ తరహాలో అద్భుతమైన క్లీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మున్సిపల్ విభాగపు అధికారులు ఇండోర్‌కు వెళ్లి అధ్యయనం చేయాలని అన్నారు.

అక్కడ అనుసరిస్తున్న విధానాలను ప్రత్యక్షంగా పరిశీలించాలన్నారు. ఏయే ఏజెన్సీలు, స్వచ్ఛంద సంస్థలు అక్కడ పనుల్లో పాలుపంచుకున్నాయో తెలుసుకొని చర్చలు జరపాలని, వీలైతే వారిని భాగస్వాములను చేయాలని చెప్పారు. క్లీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు ఇండోర్ కార్పొరేషన్ ఆదాయ వనరులెలా సమీకరిస్తుందనే వివరాలు కూడా తెలుసుకోవాలని చెప్పారు.

హైదరాబాద్ అభివృద్ధితో పాటు జీహెచ్ఎంసీ పరిధిలో రోడ్లు, ఫుట్ పాత్‌ల అభివృద్ధి, క్లీనింగ్, ఇతర పనుల్లో పురోగతిపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలీ, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో అయిదేండ్ల కిందట కాంప్రహెన్సివ్ రోడ్ మెయింటెనెన్స్ ప్రోగ్రాం కింద 811 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం చేపట్టారని, వాటి నిర్వహణను మాత్రం పట్టించుకోవటం లేదని ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఏడాది డిసెంబర్‌తో కాంట్రాక్టు గడువు ముగిసిపోతుందని, అందుకే రోడ్ల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఏజెన్సీలను ఉపేక్షించవద్దని ముఖ్యమంత్రి ఆదేశించారు.

గడువులోగా అన్ని రోడ్ల పనులను పర్యవేక్షించి, వెంటనే బాగు చేయించాలని చెప్పారు. పనులు చేయని కాంట్రాక్టర్లకు సంబంధించి 15 రోజుల్లోగా తనకు పూర్తి నివేదికను అందించాలని సీఎం ఆదేశించారు. తప్పుడు నివేదికలు ఇస్తే అధికారులపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రోడ్లతో పాటు చెత్త సేకరణపై జీహెచ్ఎంసీపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ముఖ్యమంత్రి అన్నారు. ప్రతి ఇంటి నుంచి నిత్యం చెత్త సేకరించేలా పర్యవేక్షణ ఉండాలని చెప్పారు. అవసరమైతే జీఐఎస్, క్యూ ఆర్ స్కాన్ లాంటి కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని సీఎం చెప్పారు. జీహెచ్ఎంసీలో నిరంతరం జరిగే పనులకు ఆర్థిక ఇబ్బంది లేకుండా నిధుల సమీకకరణకు కూడా స్పష్టమైన ప్రణాళికలు చేసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

ఇప్పుడున్న బకాయిల చెల్లింపులకు అవసరమైన నిధులను తాత్కాలికంగా సర్దుబాటు చేసుకోవాలని చెప్పారు. ఆదాయం పెంచుకునే మార్గాలతో పాటు, ఇప్పుడున్న లొసుగులను సవరించుకోవాలని అన్నారు. జీహెచ్ఎంసీ ఆస్తుల నుంచి వచ్చే అద్దెలు, అడ్వర్టయిజ్మెంట్లు, హోర్డింగ్‌ల ద్వారా వచ్చే ఆదాయం వస్తుందా.. లేదా కూడా పర్యవేక్షించాలని ఆదేశించారు.

మూసీ రివర్ డెవెలప్మెంట్ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మూసీ పరివాహక ప్రాంతంలో సేకరించే స్థలాల్లో ఉన్న నివాసితులకు పునరావాసం కల్పించాలని స్పష్టం చేశారు. ఎక్కడా తమకు అన్యాయం జరిగిందని నిర్వాసితులు బాధ పడకుండా, వారికి భరోసా కల్పించాలని చెప్పారు. పునరావాస కాలనీలు ఎక్కడెక్కడ ఉన్నాయి, అక్కడ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు ఉన్నాయా.. లేదా అధికారులు స్వయంగా వెళ్లి పరిశీలించాలని సీఎం ఆదేశించారు.

చెర్లపల్లి రైల్వే స్టేషన్ అధునీకరిస్తున్నందున, పరిసర ప్రాంతాల నుంచి స్టేషన్ కు చేరుకునే అప్రోచ్ రోడ్లను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. పరిసరాల్లో ఉన్న అటవీ శాఖ భూమిని, పరిశ్రమల విభాగం భూములను వెంటనే స్వాధీనం చేసుకోవాలని సూచించారు. అక్కడున్న పరిశ్రమలను మరో చోటికి తరలించాలని చెప్పారు. స్టేషన్ ముందు పార్కింగ్, కమర్షియల్ జంక్షన్ కు వీలుగా అప్రోచ్ రోడ్లు డిజైన్ చేసుకోవాలని చెప్పారు.

## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమాలకు హాజరుకండి

- కేంద్ర మంత్రులు అమిత్ షా, గజేంద్రసింగ్ షెకావత్, కిషన్ రెడ్డి, సంజయ్‌లకు సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానం

హైదరాబాద్,మహానాడు:

తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీన నిర్వహించనున్న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం కార్యక్రమాలకు హాజరుకావాలంటూ నలుగురు కేంద్ర మంత్రులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించారు.

ఈ మేరకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, కేంద్ర గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం లేఖలు పంపించారు. 1948, సెప్టెంబరు 17న తెలంగాణలో ప్రజాస్వామిక పాలన శకం ఆరంభమైన సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ముఖ్యమంత్రి వెల్లడించారు. హైదరాబాద్ నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగే కార్యక్రమానికి హాజరుకావాలని కేంద్ర మంత్రులను ముఖ్యమంత్రి కోరారు.

## ఏపీ రాజధాని అమరావతికి కేంద్రం ప్రాధాన్యం

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

విజయవాడ, మహానాడు:

ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ దృష్టితోనే అమరావతికి ప్రాధాన్యం ఇస్తోందని భారతీయ జనతాపార్టీ(బీజేపీ) రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. రాజధాని అభివృద్ధికి బీజేపీ 2,500 కోట్లు గతంలో మంజూరు చేసింది. అవుటర్ రింగ్ రోడ్ నిర్మాణానికి 20వేల కోట్లు డిపిఆర్ ఓకే చేశారు. ఇంటర్నెల్స్ రోడ్ల విస్తరణకు గడ్కరీ ఆమోదం తెలిపారు. అమరావతి ఏపీ రాజధాని కాబట్టే కేంద్రం కూడా ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ఉపాధ్యాయులు, మేధావులు, విద్యావంతులతో సమావేశం జరిగింది. పురందేశ్వరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఏమన్నారంటే.. దేశంలోని అన్ని వర్గాల ప్రజలు మేలు చేయడమే బీజేపీ విధానం. ప్రధాని మోడీ సారథ్యంలో దేశ ప్రజల సంతోషంగా ఉన్నారు. 370 ఆర్టికల్ రద్దు, ట్రిపుల్ తలాక్, వక్ఫ్ బోర్డు కు మార్పులు చేర్పులు






వంటి అంశాలను ధైర్యంగా మోడీ అమలు చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏపీ అభివృద్ధికి కూడా ప్రాధాన్యం ఇస్తోంది. ఏపీకి అన్యాయం చేయాలనే ఆలోచన బీజేపీకి ఎప్పుడూ లేదు.

రైల్వే జోన్ విషయంలో గత ప్రభుత్వం అనుకూలమైన ప్రదేశం ఇవ్వలేదు. ఆ స్థలం మార్చాలని కోరినా గత ప్రభుత్వం స్పందించలేదు. చంద్రబాబుకు లేఖ రాశారు.. ఆమోదం రాగానే రైల్వే జోన్ పనులు జరుగుతాయి. పోలవరం విషయంలో తెలిసీ తెలియని పరిస్థితులు కొన్ని ఉత్పన్నమయ్యాయి. నిర్మాణం అయిన డయా ఫ్రం వాల్ దెబ్బ తినడం బాధాకరం. నీటి నిల్వకు ఆ ప్రాజెక్టు నిలిచే పరిస్థితి లేదు. ఇప్పుడు డయా ఫ్రం వాల్ నిర్మాణానికి 990 కోట్లు కేంద్రం ఇస్తుంది. ఏపీ అభివృద్ధి కోసం బీజేపీ వేల కోట్ల నిధులు టాయించింది. కూటమి ప్రభుత్వం సారథ్యంలో అమరావతి, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందడం ఖాయం. సమావేశానికి టీచర్స్ సెల్ రాష్ట్ర కన్వీనర్ కొల్లి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (అపస్) పురంధేశ్వరికి వినతి పత్రం సమర్పించారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు


4

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 14, సెప్టెంబర్ 2024 ||


**ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న వత్సవాయి మండలం, లింగాల బ్రిడ్జి వద్ద గండిపడి ఆంధ్ర తెలంగాణ సరిహద్దు రాకపోకులకు ఇబ్బందికరంగా ఉంది. ఈ మధ్యకాలంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య స్థానిక నాయకులు మరియు అధికారులతో కలిసి పరిశీలించారు. రాకపోకలకు ఇబ్బంది కలగడం వలన తాతయ్య రాంకో వారిని కోరగా.. రాంకో సౌజన్యంతో రోడ్లు మరమ్మతులు చేపట్టడంతో రాకపోకలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఈరోజు ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, రాంకో సంస్థ ప్రతినిధులు తో కలిసి లింగాల బ్రిడ్జిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య రాంకో సంస్థ ప్రతినిధులను అభినందించారు.**



## వరద బాధితులకు తులసి సీడ్స్ ఒక కోటి రూపాయల భారీ విరాళం

విజయవాడ,మహానాడు: ఇటీవల రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల వలన సంభవించిన వరదల కారణంగా విజయవాడ నగరంలోని పల్లపు ప్రాంతాలు ముంపుకు గురై జనజీవనం స్తంభించిన విషయం అందరికీ తెలిసిందే. పరిస్థితి చక్కదిద్దేందుకు ప్రభుత్వం అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నప్పటికి, తమ వంతు సహాయంగా వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి తులసి సీడ్స్ కోటి రూపాయల భారీ విరాళాన్ని ప్రకటించింది.

తులసి సీడ్స్ ఛైర్మన్ తులసి రామచంద్ర ప్రభు, ఆయన కుమారుడు తులసి సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ తులసి యోగిష్ కోటి రూపాయల భారీ విరాళాన్ని చెక్కు రూపంలో ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని స్వయంగా కలిసి అందచేసారు. ఏటుకూరు మాజీ సర్పంచ్ ఉగ్గిరాల సీతారామయ్య తమ వంతు సహాయంగా రెండు లక్షల రూపాయలను ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేశారు.

అదే విధంగా తులసి గ్రూప్ ఉద్యోగులు తమ ఒకరోజు వేతనం 5,43,000/- రూపాయలను చెక్కు రూపంలో తులసి గ్రూపు సంస్థలలో ఒకటైన 'డైహార్డ్ డైస్ ప్రైవేట్ లిమిటెడ్' ప్రొడక్షన్ మేనేజర్ పచ్చా వాసుదేవ్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేయటం జరిగింది. 2009లో కూడా కర్నూలు వరద బాధితుల సహా యార్థం 50 లక్షల విరాళాన్ని తులసి సీడ్స్ అందజేసిందని ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు తమవంతు సహాయాన్ని అందజేయటానికి తులసి సీడ్స్ ముందుంటుందని తులసి రామచంద్ర ప్రభు తెలియ జేశారు.






## ఎన్యుమరేషన్‌పై ఆందోళన వద్దు

- మళ్ళీ అధికారులను పంపిస్తాం
- మంత్రి నారాయణ

విజయవాడ, మహానాడు: వరద ప్రభావిత ప్రాంతాల్లో నిల్వ ఉన్న నీటిని బయటకు పంపేందుకు మున్సిపల్ అధికారులు, కార్మికులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. నగరంలోని కండ్రిక, వుడా కాలనీ, జర్నలిస్టు కాలనీ లో పలు ప్రాంతాల్లో ఇప్పటికి ఇళ్ల మధ్యలో వరద నీరు ఉంది. ఒక వైపు మోటార్ల తో పంపింగ్ చేస్తున్నారు. మరికొన్ని చోట్ల రోడ్లకు గండ్లు కొట్టి నీటిని బయటికి పంపించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. స్వయంగా బైక్ నడుపుకుంటూ వరద నీటిలోకి వెళ్ళి మంత్రి నారాయణ పనులను పర్యవేక్షిస్తున్నారు. ఇదిలావుండగా, నారాయణ మీడియాతోతో ఏమన్నారంటే...

బుడమేరు ప్రవాహానికి ఆటంకాలు లేకుండా ప్రొక్లయినర్ లతో పూడిక తొలగింపు. 64 వ డివిజన్ లో కొన్ని లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు ఇంకా ఉంది. వరద నీటిని బయటకు ఎలా పంపించాలని దానిపై నిన్నటి నుంచి అధ్యయనం చేశాం. వుడా కాలనీ వెనుక కట్టకు అడ్డుకట్ట వేయాలని అధికారులకు సూచించాను. శుక్రవారం రాత్రి మొత్తం వరద నీరు పూర్తిగా తగ్గిపోతుంది. వరద ప్రాంతాల్లో ఎన్యుమరేషన్ ప్రక్రియ



వేగంగా జరుగుతుంది. మా ఇంటికి ఎన్యుమరేషన్ చేయలేదని ఎవరూ ఆందోళన చెందవద్దని, జరగని ప్రాంతాల్లో ఆయా ఇళ్ళకు వెళ్లి ఎన్యుమరేషన్ చేసేలా మరోసారి సిబ్బందికి అదేశాలిస్తాం. నష్టం అంచనాలు పూర్తి కాగానే బాధితులకు పరిహారం అందిస్తాం.

## బాధితులను ఆదుకోవడం అభినందనీయం

- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

విజయవాడ,మహానాడు: ఉద్యోగ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తూ పది రోజులపాటు ముంపు బాధితులకు నిరంతరం సేవలు అందించడంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది నమగ్నమయ్యారని.. అదేవిధంగా ఆ శాఖకు చెందిన విశ్రాంత ఉద్యోగులు కూడా ముంపు బాధితులకు చేయూతనివ్వడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన అన్నారు.

ఇటీవల భారీ వర్షాలు, వరదల కారణంగా ముంపునకు గురైన ప్రాంతాల ప్రజలకు మహిళా, శిశు సంక్షేమ శాఖ విశ్రాంత అధికారుల సహకారంతో సమకూర్చిన నూతన వస్త్రాల కిట్లను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆమె కార్యాలయంలో అందజేశారు. అదేవిధంగా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా చేతుల మీదుగా కూడా వస్త్రాల కిట్లను అందజేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ సృజన మాట్లాడుతూ.. వరద ముంపు బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వ పరంగా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సహకారానికి తోడు స్వచ్ఛంద సంస్థలు, ఉద్యోగ సంఘాలు, వ్యాపారవేత్తలు తదితరులు ప్రజలను ఆదుకునేందుకు ముందుకొస్తున్నారన్నారు.

వరద ముంపునకు గురైన నాటినుండి ఇప్పటివరకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఉద్యోగులు బాధితులకు



సేవలందించడంలో నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ఇదేవిధంగా ఆ శాఖ విశ్రాంత అధికారులు, ఉద్యోగులు ముందుకొచ్చి బాధితులకు తమ వంతు సహకారాన్ని అందించడం ప్రశంసనీయమని కలెక్టర్ అన్నారు. ఇదే స్ఫూర్తితో పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చేంతవరకు బాధితులకు సహాయం చేసేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని కలెక్టర్ సూచించారు.

మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ జి.ఉమాదేవి మాట్లాడుతూ.. విశ్రాంత ఉద్యోగులు అందించిన సహకారంతో బాధితులకు ఒక్కో చీర, దుప్పటి, లుంగీ, టవల్, నైట్ డ్రెస్, శానిటరీ న్యాప్కిన్స్




లతో కూడిన రూ. లక్ష విలువైన కిట్లను 500 కుటుంబాలకు పంపిణీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

వాంబే కాలనీ, అంబాపురంలో కిట్లు అందిస్తున్నట్లు తెలిపారు. విశ్రాంత ఉద్యోగులు ఆర్. సూయజ్, కె.సుహాసినీ దేవి, ఆర్.ఎల్. అన్నపూర్ణాదేవి, కె.కృష్ణకుమారి, సీడీపీవోలు జి. మంగమ్మ, పి.నాగమణి, ఏసీడీపీవో జ్యోత్స్న, అంగన్వాడి సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## చిన్న జీయర్, ఆనంద సాయిని రేవంత్ ఆంధ్రోడు అనలేదా?

- దాడికి కారణం సీఎం, డీపీజీదే
- గాంధీ చేసిన దాడి కాదు.. రేవంత్ రెడ్డి చేసిన దాడి
- గాంధీని ఎందుకు హౌజ్ అరెస్టు చేయలేదు?
- నువ్వు సక్కగా మాట్లాడితే అందరూ సక్కగా అవుతారు
- కోకాపేటలోని తన నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌పై మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్

హైదరాబాద్,మహానాడు: ఆంధ్రా నాయకుల మీద రేవంత్ రెడ్డి కపట ప్రేమ వలకబోస్తున్నారు. చిన్న జీయర్‌ని, యాదాద్రిని నిర్మాణానికి ప్లాన్ ఇచ్చిన ఆనంద సాయిని ఆంధ్రోడు అన్నడు రేవంత్ రెడ్డి. కరీంనగర్ నుంచి వచ్చి హైదరాబాద్ లోనీ పెత్తనం ఏంటని గాంధీ కౌశిక్ రెడ్డిని ప్రశ్నించారు. దానికి సమాధానంగానే కౌశిక్ రెడ్డి మాట్లాడారు తప్ప, సెటిలర్ల మీద కౌశిక్ కామెంట్ చేయలేదు.ముందు రెచ్చగొట్టింది గాంధీ. గాంధీ అనే వ్యక్తికి చెప్పిన సమాధానం అది డిఫెన్స్ లో ఉన్న ప్రతిసారి కొత్త డ్రామా చేస్తున్నడు. కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలను కడుపులో పెట్టుకున్నడు.

రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బ తినడానికి సీఎం రేవంత్ రెడ్డి కారణం. శాంతి భద్రతలు అదుపు తప్పడానికి చేసిందంతా చేసి ఇపుడు హైదరాబాద్, తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ గురించి రేవంత్ రెడ్డి మాట్లాడటం సిగ్గుచేటు. ఎమ్మెల్యే గాంధీకి బందోబస్తు ఇచ్చి దాడులు చేయించింది ఎవరు ? రేవంత్ రెడ్డి , డీజీపీ లు కాదా ..? నిన్న దాడులు ఎందుకు ఆపలేదు?

పోలీసులను అడ్డంపెట్టుకొని మా ఎమ్మెల్యే పై దాడి చేసినపుడు రేవంత్ కు, డీజీపీ కి లా అండ్ ఆర్డర్ గుర్తు రాలేదా? మీరు ఎందుకు నిన్న చర్యలు తీసుకోలేదు డీజీపీ గారు? గాంధీ చేసిన దాడి కాదు, రేవంత్ రెడ్డి చేసిన దాడి. మమ్మల్ని ఈరోజు హౌజ్ అరెస్ట్ చేశారు, నిన్న గాంధీని ఎందుకు హౌజ్ అరెస్టు చేయలేదు? నిన్నటి దాడికి కారణం సీఎం, డీపీజీ దే. చెయ్యాల్సింది చేసి సన్నాయి నొక్కులు నొక్కుతున్నరు

రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా? ఖమ్మంలో మా మీద దాడి చేస్తే పది రోజులైనా గుండాల మీద కేసులు పెట్టలేదు. ఫిర్యాదు చేయడానికి వెళ్తే అరెస్టులు చేస్తరా? గంటల పాటు తిప్పి మహబూబ్ నగర్ అటవీ ప్రాంతానికి తీసుకువెళ్లారు. మమ్మల్ని అరెస్టులు చేస్తారు, హత్యాయత్నం చేసిన అరికపూడి గాంధీని, అనుచరులను బందోబస్తు మధ్య ఇంటికి పంపుతారా?



మాకు నీళ్లు కూడా ఇవ్వకుండా గంటల పాటు తిప్పి, దాడులు చేసిన వాళ్లను పోలీసు స్టేషన్‌లో కూర్చోబెట్టి బిర్యానీలు తినిపించారు. రాచ మర్యాదలు చేశారు. నిన్న జరిగిన దాడికి కర్త, కర్మ, క్రియ అంతా రేవంత్ రెడ్డి. రేవంత్ డైరెక్షన్‌లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని పాడుచేయొద్దని, పోలీసుల గౌరవాన్ని తగ్గించవద్దని మేము సంయమనం పాటించాం. మా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు, కార్యకర్తలను నిన్న సాయంత్రం నుంచి ఎక్కడిక్కడ హౌజ్ అరెస్టులు చేస్తున్నారు. ఫోన్లు చేసి పోలీసు స్టేషన్లకు రావాలని భయభ్రాంతులకు గురి చేస్తున్నరు. ఇంత దుర్మార్గమా? నీ హౌస్ అరెస్టులతో మా ఆత్మ విశ్వాసం పెరుగుతుందే తప్ప తరగదు. ఎమర్జెన్సీ కన్నా దారుణంగా రాష్ట్ర పరిస్థితులు తయారయ్యాయి.

విత్తొకటి నాటితే మొక్కొక్కటి మొలుస్తుందా. పైన సక్కగ వుండాల్సిన నీకే వక్ర బుద్ధి ఉంటే కింది స్థాయిలో సక్కగా ఉంటారా ? తన అసభ్య ,సంస్కార హీన మైన భాషను మార్చుకోకుండా యూ ట్యూబ్ చానళ్లకు నీతులు చెబుతున్నాడు. ముందు నువ్వు సక్కగా మాట్లాడితే అందరూ సక్కగా అవుతారు, యదా రాజ తథా ప్రజ అన్నట్లు ఉంది.కోమటి రెడ్డి రెచ్చగొట్టే విధంగా మాట్లాడారు. బిఆర్ఎస్ కార్యకర్తలను కొట్టాలని చెప్పడం దారుణం.

తొమ్మిది నెలల్లో పాలన పై కాకుండా పైసల పై దృష్టి పెట్టడంవల్లే శాంతి భద్రతలు పాతాళానికి పోయాయి. మీడియాకు లీకులు ఇవ్వడం ద్వారానూ, చిట్ ఛాట్ లలో చెప్పడం ద్వారానో శాంతి భద్రతలు అదుపులోకి రావు. సీఎం నోరు అదుపులో పెట్టుకోక బజారు భాష మాట్లాడుతున్న తీరు, రాగ ద్వేషాలు పెంపొందించేట్టుగా చేస్తున్న వ్యవహారాలు, రాష్ట్రంలో ప్రశాంతతను మంట గలుపుతున్నాయి.

ఫిరాయింపుల పై ఢిల్లీలో ఒక్క మాట గల్లీ లో ఒక్క మాట మాట్లాడుతున్నాడు. ఎన్నికే లేకున్నా పి ఎస్ సి చైర్మన్ను నియమించి ఎన్నిక జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం దుర్మార్గం. అన్నిటి మీద రేవంత్ ది యూ టర్న్ రాజకీయమే. చెప్పేదొకటి చేసేదొకటి. సీఎం డ్రామాల తోనే రాష్ట్ర ప్రతిష్ట దెబ్బతింటున్నది.

మా మీద ఉన్న కక్ష తెలంగాణ మీద చూపకు. కూర్చున్న చెట్టును నరికేయకు. అన్నిట్లో నెంబర్ వన్‌గా ఉన్న తెలంగాణ ను నీ నియంతృత్వ పోకడలతో నిర్వీర్యం చేయకు రేవంత్. డీజీపీ పదవి చాలా ఉన్నతమైంది. ఆదర్శంగా ఉండాల్సిన డీజీపీ రాజకీయ కుట్రలో భాగమై ప్రతిపక్షాల గొంతును నొక్కాలని చూడటం దుర్మార్గం. పోలీసుల పట్ల గతంలో రేవంత్ రెడ్డి ఎంత దుర్మార్గంగా ప్రవర్తించారో అందరికి తెలిసిందే. ఎలా బండ బూతులు మాట్లాడిండో అందరికి తెలుసు.

గుడ్డిగా రేవంత్ రెడ్డిని ఫాలో కావొద్దని, విచక్షణతో పని చేయాలని, చట్టం ప్రకారం నడుచుకోవాలని డీజీపీని, పోలీసులను కోరుతున్నాను. రాహుల్ గాంధీ దేశం బయట స్వేచ్ఛ స్వాతంత్ర్యాల గురించి లెక్చర్లు ఇవ్వడం కాదు. నీ పార్టీ కాంగ్రెస్ పాలిస్తున్న తెలంగాణ లో ప్రజల పై విధిస్తున్న ఆంక్షల మీద మాట్లాడు. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు, పీఏసీ నియామకం కానీ రాజ్యాంగ ఉల్లంఘనలు. దీని నుంచి దృష్టి మరల్చేందుకు వ్యక్తుల మధ్య కొట్లాటలాగా చేస్తున్నరు. దాడులు చేసే ప్రయత్నం చేస్తున్నాడు.

డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ ప్రజల సమస్య మీద నుంచి దృష్టి మరల్చుతున్నడు. హైడ్రాతో హైడ్రామా చేస్తున్నారు. వరద బాధితులకు సాయం చేయకుండా మీ మీద దాడి చేయించాడు. రైతు బంధు గురించి అడిగితే కాళేశ్వరం ప్రాజెక్టు అంటడు. డ్రామాలు కట్టిపెట్టు, ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయి.

పోరాటాలు, కొట్లాటలు మాకు కొత్త కాదు. ఖమ్మం, హైదరాబాద్ లో మిమ్మల్ని మీరు రాళ్లతో కొట్టవచ్చు. మీరు విసిరే రాళ్లే అధికారంలోకి బిఆర్ఎస్ రావడానికి పునాది రాళ్లు అవుతాయి జాగ్రత్త.

16వ ఆర్థిక సంఘం గురించి మీరు తప్పుడు లెక్కలు చెబితే, మేము బాధ్యతాయుతంగా బలమైన వాదనను వినిపించాం. నీటి ప్రాజెక్టులకు, మిషన్ భగీరథకు, రాష్ట్ర అభివృద్ధికి నిధులు కావాలని కోరాం.రాజకీయం కాదు, రాష్ట్రం ముఖ్యమని భావించి వాస్తవాలు లెక్కల రూపంలో చెప్పాం. 16వ ఆర్థిక సంఘాన్ని సాయం కోరాం.

పీఏసీకి ఎన్నిక జరిగిందని నిన్న రేవంత్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదం. ఎలక్షన్ కాదు, సెలక్షన్ ద్వారా జరిగింది. రాజ్యాంగం ప్రకారం ఎన్నిక పెట్టాలి కానీ, జరగలేదు. ఏ రోటికాడ ఆ మాట మాట్లాడుతున్నడు రేవంత్ రెడ్డి. ఆదానికి ఓల్డ్ సిటీ అప్పజెప్పుతానని మాట మార్చిండు. తొక్కిసలాటలో భుజం నొప్పి మొదలైంది. ఎమ్మారై స్కాన్ తీసి 15 రోజుల పాటు ఫిజియోథెరపీ సూచించారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడిక్కడ బిఆర్ఎస్ నాయకులను అరెస్టులను చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. అదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు మహిళలని చూడకుండా అరెస్టులు చేయడం దుర్మార్గం. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

## ఇది మానవత్వం లేని ప్రభుత్వం

- ప్రజల గురించి అస్సలు పట్టింపులేదు
- గతంలో పంట నష్టం జరిగితే హెక్టార్‌కు రూ.17 వేలు ఇచ్చాం
- జగన్ ప్రభుత్వం ఉండి ఉంటే రైతులకు పెట్టుబడి సాయం అంది ఉండేది
- ఏలేరు వరద ఉధృతితో అతలాకుతలమైన గ్రామాల సందర్శన
- మాధవపురం, యు.కొత్తపల్లి మండలం నాగులపల్లి, రమణక్కపేటలో పర్యటించిన వైయస్ జగన్
- కాకినాడ జిల్లా పిఠాపురంలో మాజీ సీఎం, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ పర్యటన

పిఠాపురం,మహానాడు: ఏలేరు రిజర్వాయర్ దగ్గర పరిస్థితి చూస్తే, విజయవాడ గుర్తుకొస్తోంది. ఫ్లడ్ మేనేజ్‌మెంట్ చేయలేదు. తుపాన్‌పై ముందే సమాచారం ఉన్నా, ప్రభుత్వం పట్టించుకోలేదు. కనీసం రివ్యూ నిర్వహించలేదు. కలెక్టర్లతో మాట్లాడలేదు. ప్రత్యేక అధికారులను జిల్లాలకు పంపించాలి. కానీ, సీఎం చంద్రబాబు ఆ పని చేయలేదు. సీఎస్ కూడా ఏ మాత్రం పట్టించుకోలేదు.

సీఎం చంద్రబాబుకు మానవత్వం ఉంటే, మనుషుల విలువ తెలిసి ఉంటే,స్పెషల్ ఆఫీసర్‌ను నియమించి, ఎప్పటికప్పుడు పరిస్థితి తెలుసుకుని, ముందు జాగ్రత్తలు చేపట్టే వారు. కానీ, అవేమీ చేయలేదు. అన్నీ గాలికొదిలేశారు. నేను చంద్రబాబును అడుగుతున్నాను. ఏలేరు రిజర్వాయర్ సామర్థ్యం దాదాపు 23 టీఎంసీలు. సెప్టెంబరు 1న ఏలేరు రిజర్వాయర్‌కు 9950 క్యూసెక్స్ ఇన్‌ఫ్లో వచ్చింది. ప్రభుత్వం జాగ్రత్త పడి ఉంటే, ఆ మొత్తం కిందకు వదలాలి. ఎందుకంటే దిగువన కాలువ సామర్థ్యం 14 వేల క్యూసెక్స్.

అలా అప్పుడు నీరు వదిలి ఉంటే, ఆ కాలువ కూడా పొంగకుండా ఉండేది. కానీ ప్రభుత్వం ఏం చేసింది. కేవలం 300 క్యూసెక్స్ మాత్రమే వదిలిపెట్టింది. సెప్టెంబరు 4న 5400 క్యూసెక్స్ వస్తే, బయటకు పంపింది కేవలం 300 క్యూసెక్స్ మాత్రమే. అయినా రిజర్వాయర్‌లో పరిస్థితిని చూసి, ఏ మాత్రం ఫ్లడ్ మేనేజ్‌మెంట్ చేయలేదు. ఫ్లడ్ ఫ్లో కుషన్ ఏర్పాటు చేయలేదు. పైనుంచి నీరొస్తున్నా నిర్లక్ష్యం చూపారు. కేవలం 300 క్యూసెక్స్ మాత్రమే వదిలారు.

దీంతో 9వ తేదీ నాటికి ఏలేరు రిజర్వాయర్ పూర్తిగా నిండింది. దీంతో కిందకు 21500 క్యూసెక్స్ వదిలారు. 10వ తేదీన 25270 క్యూసెక్స్ వదిలారు. అంటే, కాలువ సామర్థ్యాన్ని మించి నీరు వదిలారు. ఇవన్నీ వాస్తవాలు. ఇది మానవత్వం లేని ప్రభుత్వం. ప్రజల గురించి అస్సలు పట్టింపులేదు. అబద్దాలు చెప్పడంలో సీఎం చంద్రబాబు గోబెల్స్‌కు తమ్ముడు అవుతాడు. వచ్చి అబద్ధాలు చెబుతాడు. దాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కూడా దిట్ట. ఇక ఆయనకు నిత్యం వంత పాడే మీడియా ఉంది.

ఒకవైపు ఈ వాస్తవాలు ఇలా ఉంటే.. ఏలేరు ఆధునికీకరణ పైన చంద్రబాబు అబద్దాలు చెప్పారు. ఏ కెనాల్ ఆధునికీకరణ అయినా, అందులో నీళ్లు లేనప్పుడు, క్రాప్ హాలీడే ప్రకటిస్తే తప్ప, అది సాధ్యం కాదు. తొలుత ఏలేరు కాలువ ఆధునికీకరణను 2008లో వైయస్సార్ చేపట్టారు. రూ.38 కోట్లతో పనులు చేపట్టారు. ఆ తర్వాత ఎవరూ ఆ పని చేయలేదు. 2014లో చంద్రబాబు సీఎం అయ్యాక, అంచనాలు పెంచారు తప్ప, పనులు మాత్రం చేయలేదు.

నిజానికి అప్పుడు రిజర్వాయర్‌లో నీళ్లు కూడా పెద్దగా లేవు. 2015లో అంచనాలు రూ.295 కోట్లకు పెంచినా, పనులు పూర్తి చేయలేదు. మా ప్రభుత్వం వచ్చాక, వరసగా వర్షాలు కురవడంతో, కాలువ ఆధునికీకరణ పనులు వేగంగా చేయలేకపోయాం. చంద్రబాబు



సీఎంగా ఉన్నప్పుడు 4 ఏళ్లు, వర్షాలు లేవు. అయినా పనులు ఎందుకు చేయలేదు?

ప్రజలను ఇబ్బందుల పాలైనా, ఇప్పుడు కూడా చంద్రబాబు మమ్మల్ని వేలెత్తి చూపుతున్నాడు. ఎక్కడ, ఏం జరిగినా.. దానికి కారణం జగన్ అంటున్నాడు. దాదాపు నాలుగు నెలలు గడుస్తున్నా, ప్రతి దానికి మమ్మల్నే నిందిస్తున్నాడు. ఆర్బీకే వ్యవస్థను నిర్వీర్యం చేశారు. సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థలనూ నాశనం చేశారు. రైతులకు పెట్టుబడి సాయం చేయడం లేదు. పంటల బీమా ప్రీమియమ్ కూడా కట్టడం లేదు.

వ్యవసాయ సీజన్ మొదలైంది. వారికి అందాల్సిన సున్నా వడ్డీ పంట రుణాలు ఏమయ్యాయి? పెట్టుబడి సాయం రైతు భరోసా ఏమైంది? రూ.20 వేలు ఇస్తామన్నారు. ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. రైతులకు పంట నష్టం జరిగితే, గతంలో అన్ని వ్యవస్థలు పక్కాగా ఉండేవి. ఆర్బీకేలు ఉండేవి. ఇన్సూరెన్స్ ఉండేది. ఇన్‌పుట్ సబ్సిడీ ఉండేది.

రైతులకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా అన్ని విధాలుగా ఆదుకునే వాళ్లం. కానీ ఇప్పుడు అవేవీ లేవు. గతంలో రైతులకు ఎంత వచ్చేది? ఒక్కసారి ఆలోచించండి. ఇప్పుడే కనుక జగన్ ప్రభుత్వం ఉండి ఉంటే.. రైతులకు పెట్టుబడి సాయం అంది ఉండేది. సీజన్ ప్రారంభంతోనే సాయం చేసి ఉండేవాళ్లం.



గతంలో పంట నష్టం జరిగితే హెక్టార్‌కు రూ.17 వేలు ఇచ్చాం. గతంలో చంద్రబాబు హయాంలో అది కేవలం రూ.15 వేలు మాత్రమే. ప్రీమియమ్ కట్టి ఉండే వాళ్లం కాబట్టి రూ.24 వేల నుంచి రూ.25 వేల వరకు బీమా పరిహారం వచ్చేది. దాంతో పాటు, పెట్టుబడి సాయం, సున్నా వడ్డీ కింద దాదాపు రూ.5 వేల వరకు.. అన్నీ కలిపి రైతులకు ప్రతి ఎకరాకు దాదాపు రూ.45 వేల వరకు సాయం అంది ఉండేది.

కానీ, ఈ పెద్ద మనిషి ఏం చెబుతున్నాడు. ఎకరాకు రూ.10 వేలు ఇస్తానన్నాడు. కానీ ఎలా? ఈ-క్రాపింగ్ లేదు. ఆర్బీకేలు లేవు. వ్యవస్థ లేదు. ఇంకా ఇన్సూరెన్స్ గురించి చెప్పడం లేదు. భరోసా గురించి మాట్లాడడు. ఇన్ని విధాలుగా రైతులు నష్టపోతున్నా, చంద్రబాబు మాట్లాడడు.

### పవన్‌కు పాపం ఏమీ తెలియదు

వరద బాధితులను ఆదుకోకుండా ప్రభుత్వమంతా ఫొటోలకే పరిమితమైంది. చంద్రబాబు డ్రామా ఆర్టిస్ట్ అయిపోయాడు. మామూలుగా పవన్ కళ్యాణ్ సినిమా స్టార్.. కానీ ఇక్కడ కాదు. పాపం ఆయన కొత్తగా వచ్చాడు కాబట్టి ఏమీ తెలియదు. కానీ చంద్రబాబు పవన్ను మించిపోయాడు. ఆయన సినిమా ఆర్టిస్ట్ అయితే ఈయన డ్రామా ఆర్టిస్ట్' అని విమర్శించారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

5

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 14, సెప్టెంబర్ 2024 ||

## జిల్లాల అభివృద్ధికి 2 శాతం సీఎస్ఆర్ ఫండ్స్ ఇవ్వాలి

◆ కంపెనీలకు మంత్రి దామోదర్ రాజనర్సింహ విజ్ఞప్తి

సంగారెడ్డి, మహానాడు:
జిల్లాలో ఉన్నా కంపెనీలు ఆయా జిల్లాల అభివృద్ధికి రెండు శాతం సీఎస్ఆర్ ఫండ్స్ ను తమవంతు బాధ్యతగా విడుదల చేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కంపెనీ ప్రతినిధులకు, యాజమాన్యాలకు కోరారు. సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో జిల్లా లో ఉన్న అతి పెద్ద, పెద్ద అండ్ మధ్య స్థాయి కంపెనీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశం లో కలెక్టర్ క్రాంతి వల్లూరుతో కలిసి పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లా లో సామాజిక, విద్యా , వైద్య రంగాల అభివృద్ధికి సీఎస్ఆర్ ఫండ్స్ కేటాయింపుల పై చర్చించారు. గతంలో ఫండ్స్‌తో చేపట్టిన పనులను వెంటనే పూర్తి



అయ్యేలా కంపెనీ ప్రతినిధులు చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా సంబంధిత శాఖ ప్రభుత్వ అధికారులు, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గొల్లమంద - జింకపాలెం రోడ్డు పునర్నిర్మాణానికి కృషి

◆ నిత్యావసరాల పంపిణీలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

నాగాయలంక,మహానాడు:
ఎదురు మొండి దీవుల్లో పూర్తిగా కోతకు గురైన గొల్లమంద - జింకపాలెం రోడ్డు పునర్నిర్మాణానికి కృషి చేస్తున్నట్టు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. నాగాయలంకలో శుక్రవారం ఏటికట్ట వద్ద వరద ముంపునకు గురైన 90 మత్స్య కార కుటుంబాల వారికి



పురిటిగడ్డ ఐవీఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.లక్షా ఎనిమిది వేల విలువైన నిత్యావసర సరుకులు, దుప్పట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఈ కార్య క్రమాన్ని ప్రారంభించి, సహాయాన్ని అందించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి విపత్తు నేపథ్యంలో ఆపదలో ఆపన్న హస్తం అందిస్తున్న ఐవీఎం ట్రస్టు చైర్మన్ డాక్టర్ వేములపల్లి సురేష్, రోజా దంపతుల సేవలు ఆదర్శనీయ మన్నారు. విపత్తు వేళ ప్రభుత్వ సహాయంతో పాటు దాతల సహాయం తోడైతే వరద బాధితులకు ఉపశమనం లభిస్తుందన్నారు. 1977 ఉప్పెనకు మరుభూమిగా మారిన దివిసీమను దివ్యసీమగా మార్చేందుకు ప్రపంచ దేశాల నుంచి తరలివచ్చిన దాతలు సహాయమే కీలక భాగస్వామ్యంగా మారిందని తెలిపారు.



## టీచర్ గోపాల్ రూ.20 వేల విరాళం

◆ ఎమ్మెల్యే కృష్ణప్రసాదుకి అందజేత

మైలవరం, మహానాడు:
పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు పల్లపోతుల గోపాల్ దంపతులు వరద బాధితుల సహాయార్థం రూ.20 వేల రూపాయలు ప్రకటించారు. ఈ విరాళాన్ని మైలవరం శాసన సభ్యుడు వసంత వెంకట కృష్ణప్రసాదుకి శుక్రవారం వెల్వడం గ్రామంలో చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా గోపాల్ మాస్టారుని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ మహాకూటమి నాయకులు పాల్గొన్నారు.

## దేశాన్ని స్వచ్ఛత వైపు నడిపించండి

◆ పంచాయతీలకు మంత్రి సవిత ట్రాక్టర్ల పంపిణీ

రొద్దం, మహానాడు: స్వచ్ఛభారత్ ద్వారా శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలంలోని కలిపి, నారా నాగే పల్లి, దొడగట్ట పంచాయతీలకు మూడు ట్రాక్టర్లను రాష్ట్ర బీసీ



సంక్షేమ చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఏమన్నారంటే... దేశాన్ని స్వచ్ఛత వైపు నడిపించండి. గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే రాష్ట్రం, దేశం పరిశుభ్రంగా ఉంటుంది. వాహనాలను జాగ్రత్తగా, ఉపయోగ కరంగా వాడుకోవాలి. ఇప్పటికే నగరాలు, పట్టణాల్లో ఇంటింటికీ చెత్త సేకరణ జరుగుతోంది. గ్రామాల్లో ఇది పూర్తి స్థాయిలో జరగాలి. గ్రామాల్లో ఎవరు అడుగుతారని.. ఎక్కడబడితే అక్కడ చెత్త వేస్తే, అది మనకే హాని. ముందు మన ఇళ్ళు, పరిసరాలు, ఆ తర్వాత గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకోవాలి. అప్పుడే రాష్ట్రం, దేశం పరిశుభ్రంగా ఉంటుంది.

ఈ కార్యక్రమంలో అధికారులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ కుట్రల నుండి రాష్ట్రాన్ని కాపాడాలి

◆ గణనాథునికి గొట్టిపాటి లక్ష్మి ప్రార్థన

దర్శి, మహానాడు:
వైసీపీ రాజకీయ కుట్రల నుంచి రాష్ట్రాన్ని కాపాడాలని ఆ గణనాథున్ని ప్రార్థించానని, వంద రోజుల పాలనలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం వైపు పరుగులు తీస్తుంటే వైసీపీ నేతలు పనికిమాలిన రాజకీయాలు చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి విమర్శించారు. గణనాథుని ఉత్సవాలను పురస్కరించుకుని నాయుడు యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో పుచ్చల మెట్టలోని గణేశుని విగ్రహం వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో లక్ష్మి, యువ నాయకుడు లలిత్ సాగర్‌తో కలిసి పాల్గొన్నారు. గణపతికి ప్రత్యేక పూజలు చేసి, భక్తులకు ఏర్పాటు చేసిన అన్న సమారాధనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. బెజవాడ తుపాను వంటి విపత్తులో ప్రజా నాయకుడిగా మరోసారి ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు నిరూపించుకున్నారన్నారు. పది రోజులు కలెక్టరేట్ లో ఉండి సాధారణ స్థితికి తీసుకురాగలిగిన మహా నాయకుడు అని కొనియాడారు. పాలనంటే కార్యాలయాల్లో ఉండడం కాదని, ప్రజల మధ్య ఉండి ప్రజల సమస్యలు తీర్చడమే నిజమైన నాయకుని లక్షణం అని చంద్రబాబు రుజువు చేశారన్నారు. ఉప ముఖ్యమంత్రి



పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి యువతకు స్ఫూర్తి ప్రదాత లోకేష్ ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి రాష్ట్రంగా పరుగులు తీస్తుందన్నారు.

దర్శి ప్రాంతంలో ఈ నెల 18వ తేదీన నిరుద్యోగ సమస్య పరిష్కారానికి తొలి అడుగు పడబోతుందని, నియోజకవర్గ స్థాయిలో జాబ్ మేళాను ఏర్పాటు చేయనున్నట్టు ఆమె వెల్లడించారు.

ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మున్సిపల్ చైర్మన్ నారాపుశెట్టి పిచ్చయ్య, 10 వర్డు కౌన్సిలర్ దారం నాగవేణి సుబ్బారావు, పుచ్చలమెట్ట నాయుడు యూత్ తో పాటు తెలుగుదేశం, జనసేన, బీజేపీ, నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొని లక్ష్మికి అపూర్వ స్వాగతం పలికారు.

## కౌశిక్ రెడ్డి వివాదంలో ఆంధ్ర, తెలంగాణ వివాదం లేదు

● సీఎం కావాలనే దాన్నో వివాదం చేస్తున్నారు

● ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, కార్పొరేషన్ మాజీ చైర్మన్ జి దేవీప్రసాద్

హైదరాబాద్,మహానాడు:
కౌశిక్ రెడ్డి వివాదంలో ఆంధ్ర తెలంగాణ వివాదం లేదు. సీఎం కావాలనే దాన్నో వివాదంగా చేయాలని చూస్తున్నారు. దానం నాగేందర్ ,మైనంపల్లి, గాంధీ బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు ఎలా ఉన్నారు? ఇప్పుడెలా అయ్యారు? రేవంత్ ప్రోద్బలం తోనే రెచ్చిపోతున్నారు. దాడుల సంస్కృతిని కాంగ్రెస్ ఆహ్వానిస్తోందా ?

ప్రతిపక్ష నేతల పై దాడులు పెరుగుతున్నాయి. దాడుల సంస్కృతి రాష్ట్రానికి మంచిది కాదు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణ ను నాశనం చేయాలని రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నారు.తెలంగాణ ను ప్రేమించే వారు రేవంత్ తీరును ఖండించాలి. పదేళ్ల కేసీఆర్ పాలన లో ఇలాంటి దాడుల సంస్కృతి ఉందా ?

హరీష్ రావు ఇతర నేతల గృహ నిర్బంధాన్ని ఖండిస్తున్నాం. తెలంగాణ మేధావులు ప్రతిపక్షం మీద జరుగుతున్న దాడులను ఖండించాలి.



రాష్ట్రంలో రేవంత్ రెడ్డి వ్యవస్థలను విధ్వంసం చేస్తున్నారు. సుఖశాంతుల తెలంగాణ సుభిక్షంగా ఉండాలని కేసీఆర్ పదేళ్లు శాంతిభద్రతలను పరిరక్షించారు. రేవంత్ అందుకు విరుద్ధంగా పని చేస్తున్నారు. ప్రతిపక్షాలపై అణచివేత ధోరణి సరి కాదు.

ఫిరాయింపులపై హైకోర్టు తీర్పు దృష్టి మళ్లించేందుకు, రేవంత్ రెడ్డి ప్రతిపక్ష ఎమ్మెల్యే ఇంటిపై దాడికి ప్రేరేపించారు.

## వరద బాధిత మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత

◆ రూ.5 లక్షల చెక్కు అందజేసిన ఎమ్మెల్యే వసంత

మైలవరం, మహానాడు: మైలవరం మండలం, వెల్వడం గ్రామానికి చెందిన శెట్టిపల్లి కృష్ణారెడ్డి (43) ఇటీవల ప్రమాదవశాత్తు అదే గ్రామంలోని జమ్మదుగు వాగులో వరదనీటిలో పడి మృతి



చెందాడు. మృతుని కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఐదు లక్షల రూపాయల పరిహారం మంజూరైంది. స్థానిక శాసన సభ్యుడు వసంత వెంకట కృష్ణప్రసాదు శుక్రవారం వెల్వడం గ్రామంలో మృతుని నివాసానికి వెళ్ళి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మీ కష్టం మరెవ్వరికీ రాకూడదని అన్నారు. మృతుని కుటుంబ సభ్యులకు రూ. 5 లక్షల చెక్కును అందజేశారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు(గాంధీ), స్థానిక ఎన్డీఏ మహాకూటమి నాయకులు పాల్గొన్నారు.

## బుడమేరు ఆక్రమణలను గుర్తించండి

● సర్వే నంబర్ల వారీగా వివరాలు ఇవ్వండి

● అధికారులకు కలెక్టర్ సృజన ఆదేశం

విజయవాడ, మహానాడు:
భవిష్యత్తులో బుడమేరు వరద ముంపు నుంచి శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఆపరేషన్ బుడమేరుకు అత్యంత ప్రాధాన్యమిస్తోందని.. ఈ నేపథ్యంలో సర్వే, ల్యాండ్ రికార్డ్స్, ఇరిగేషన్, వీఎంసీ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి సర్వే నంబర్లతో సహా ఆక్రమణలకు సంబంధించి పూర్తినివేదిక సత్వరం సమర్పించాలని కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఆదేశించారు. ఇందులో భాగంగా ఆక్రమణల గుర్తింపునకు తొలిదశలో తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ సృజన.. శుక్రవారం సర్వే, భూ రికార్డులు, నగరపాలక సంస్థ, రెవెన్యూ అధికారులతో కలెక్టరేట్‌లో సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బుడమేరు పరీవాహక ప్రాంతంలో కురిసిన కుంభవృష్టితో ఊహించని విధంగా పెద్దఎత్తున దాదాపు 40 వేల క్యూసెక్కుల వరద పోటెత్తడంతో గండ్ల ద్వారా వచ్చిన నీటితో పరిసర లోతట్టు ప్రాంతాలు, పంట పొలాలు జలమయం కావడంతో పాటు నగరంలోని రెండు లక్షలకు పైగా కుటుంబాలు ముంపుతో తీవ్రనష్టాన్ని చవిచూశారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి దాదాపు పది రోజులకు పైగా కలెక్టరేట్‌లోనే ఉండి.. బుడమేరు గండ్లను పూడ్చడం, బాధితులను పరామర్శించి, పూర్తి సహాయ సహకారాలు అందించారన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బుడమేరు ముంపునకు శాశ్వత పరిష్కారం కనుగొనేందుకు ఆపరేషన్ బుడమేరును ప్రకటించారని.. ఈ నేపథ్యంలో బుడమేరు ఆక్రమణలకు సంబంధించిన నివేదికలను రూపొందించాల్సిన అవసరముందన్నారు.

యుద్ధప్రాతిపదికన ఆక్రమణల తొలగింపునకు ప్రభుత్వం సిద్ధమవుతోందని.. ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆక్రమణల తొలగింపునకు



శ్రీకారం చుట్టనుందని ఈ నేపథ్యంలో ఆక్రమణల వాస్తవ వివరాలను సర్వే నంబర్లతోసహా సమర్పించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని ఆక్రమణలపై నివేదిక రూపొందించాలని సూచించారు. వరద నీరు ప్రవాహ సామర్థ్యాన్ని పెంచేందుకు ఆక్రమణల తొలగింపుతో పాటు పూడిక తీయడం కూడా ముఖ్యమన్నారు. బుడమేరు డైవర్షన్ ఛానల్ (బీడీసీ)కు గండ్లు పడకుండా కట్టను పటిష్ఠపరచడం కూడా కీలకమని.. వీటికి సంబంధించి ఇప్పటికే పనులు జరుగుతున్నాయని కలెక్టర్ సృజన వివరించారు.

సమావేశంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాసు, నగరపాలక సంస్థ చీఫ్ సిటీ ప్లానర్ జీవీజీఎస్‌వీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కాదంబరి జెత్వానీ వేరే రాష్ట్రానికి చెందిన మహిళ!

● రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ గజ్జల వెంకట లక్ష్మి

కడప, మహానాడు:
కాదంబరి జెత్వానీ వేరే రాష్ట్రానికి చెందిన మహిళ... ఏపీ కమిషన్ కి అక్కడి వరకు పరిధి లేదు.... ఆమెపై కూడా అనేక ఆరోపణలు వస్తున్నాయని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ గజ్జల వెంకట లక్ష్మి అన్నారు. ఆ రాష్ట్రంలో మహిళా కమిషన్ ఆమెకు ఏదైనా అన్యాయం జరిగితే స్పందించే అధికారం ఉందన్నారు. కడప సెంట్రల్ జైల్లో మహిళల జైల్ ను సందర్శించడానికి వచ్చిన ఆమె.. మీడియాతో మాట్లాడారు. గుడ్లవల్లేరు హాస్టల్ సంఘటనపై కమిషన్ సీరియస్ గా తీసుకుందని, అక్కడ అనేక అనుమానాలు ఉన్నాయని విచారణ చేపట్టి, అక్కడున్న వార్డెన్, ప్రిన్సిపాల్, సిబ్బందికి నోటీసులు జారీ చేశామని వెంకట లక్ష్మి పేర్కొన్నారు. హాస్టల్ విద్యార్థులు ఆందోళన చేస్తుంటే విద్యుత్ తీశారు.. పిల్లలని బెదిరించారని ఆరోపణలు ఉన్నాయి... విద్యార్థినులు జీవితాలతో చెలగాటం ఆడుకోవడానికి తీవ్రంగా తీసుకున్నామని తెలిపారు. వారికి పోషక ఆహారం, వసతులు, ఆరోగ్య సేవలను పరిశీలి



స్తామన్నారు.

జైళ్ళలో ఉన్న మహిళా ఖైదీల్లో పరివర్తన తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. రాష్ట్రంలో ప్రతి ఒక్క మహిళా జైలుని తనికీ చేస్తాం... మహిళా కమిషన్ ప్రతి బాధిత మహిళకు అండగా నిలుస్తుంది... ఏ సంఘటన జరిగినా వెంటనే స్పందించి వాటికి న్యాయం చేస్తాం.. పనిప్రదేశాల్లో మహిళలపై వేధింపులపై ప్రత్యేకంగా దృష్టి పెడుతున్నామని ఆమె చెప్పారు. చిన్న పిల్లలపై జరిగే అత్యాచారాలపై మహిళా కమిషన్ సీరియస్‌గా తీసుకుంటుందని తెలిపారు.

## ఘోర రోడ్డు ప్రమాదం - బస్సు, లారీ ఢీ

8 మంది మృతి, 30 మందికి గాయాలు

మృతి చెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి 5 లక్షలు ఎక్స్ గ్రేషియా

చిత్తూరు,
చిత్తూరు జిల్లాలో శుక్రవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మొగిలి ఘాట్ దగ్గర ఓ బస్సు లారీలను ఢీ కొట్టింది. ఓ బస్సు పలమనేరు నుంచి చిత్తూరు వైపునకు వెళ్తుండగా మొగిలి ఘాట్ వద్ద అదుపుతప్పింది. ఈ ఘటనలో 8 మంది మృతి చెందారు. 30 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు.

ఐరన్ లోడ్‌తో వస్తున్న లారీని ఢీకొట్టింది. ఆ తర్వాత రెండు వాహనాలు మరో టెంపోపైకి దూసుకెళ్లటంతో ప్రమాద తీవ్రత పెరిగింది. స్పాట్‌లో ఆరుగురు అక్కడికక్కడే చనిపోయారు. మరో ఇద్దరు ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు



తెలుస్తోంది.

చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం మొగిలి ఘాట్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు, రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒక్కొక్కరికి 5 లక్షలు ఎక్స్ గ్రేషియాను ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు.

## రూపాయి తియ్యడు... కేంద్రాన్ని కోరాడు!

● మాజీ సీఎం జగన్ వైఖరిపై బాలకోటయ్య వ్యాఖ్య

అమరావతి, మహానాడు:
బుడమేరు ముంపునకు విజయవాడ ప్రజలు లక్షలాది మంది నిరాశ్రయులైనా, కృష్ణా నది వరద ప్రవాహానికి వేలాది ఎకరాల్లో పంట పొలాలు మునిగినా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒక్క రూపాయి కూడా ఆర్థిక సహాయక పోవటం పట్ల అమరావతి బహుజన ఐకాస అధ్యక్షుడు పోతుల బాలకోటయ్య ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు. బెజవాడ ముంపు కుటుంబాలకు రాష్ట్రాల సరిహద్దులు దాటి మానవీయ కోణంలో సినిమా స్టార్ట్లు, పారిశ్రామికవేత్తలు, ఉద్యోగులు, ఆధ్యాత్మిక సంఘాలు, సేవా సంస్థలు, ఎన్.ఆర్.ఐలు అందరూ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి, బాధితులకు స్వయంగా విరాళాలు అందజేస్తున్నారన్నారు.

వైసీపీ పార్టీ అధ్యక్షునిగా, మాజీ ముఖ్యమంత్రిగా జగన్ ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కోటి రూపాయలు ప్రకటించి, వాటిని ఎలా ఇవ్వాలో పార్టీలో చర్చించి ఇస్తామని చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. తాను రూపాయి ఇవ్వకపోగా, కనీసం ప్రతి పక్షంగా కేంద్ర ప్రభుత్వాన్ని కూడా విపత్తుకు సంబంధించి ఆదుకోవాలని



అడగనూ లేదు, లేఖ కూడా రాయనూ లేదని ఆరోపించారు. నీళ్ళల్లో మునిగిపోతున్న వాళ్ళను, ప్రమాదానికి గురైన వాళ్ళను ముందుగా ఆదుకోవాలన్న కనీస ధర్మం తెలియదా? అని ప్రశ్నించారు. ఇలాంటి వైఖరితో ముంపు బాధితులను పరామర్శించినా, పరామర్శించకపోయినా ఒక్కటే అని అభిప్రాయపడ్డారు. 151 సీట్లు ఉన్న పార్టీ 11 సీట్లు వచ్చినా 'ఏంరా బాలరాజు' అన్నట్లు మారకపోతే ఎలా? ప్రశ్నించారు. రాజ్యసభ లో 11 మంది, లోక్ సభ లో 4 ఉండి లాభమేంటి? అంటూ ఎద్దేవా చేశారు.

## ఆ మహిళా కానిస్టేబుల్‌కి ఛార్జ్ మెమో!

గుంటూరు, మహానాడు: జగన్‌తో గుంటూరులో ఫోటో దిగిన అనంతపురానికి చెందిన మహిళా కానిస్టేబుల్ ఆయేషాబాకు ఛార్జ్



మెమో జారీ అయింది. విధిలో ఉండి నిర్లక్ష్యంగా వహించినందుకు వివరణ ఉన్నతాధికారులు కోరారు.

## హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బ తీయవద్దు

● మాజీ మంత్రి తలసాని హౌస్ అరెస్ట్

సికింద్రాబాద్,మహానాడు:
హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ను దెబ్బ తీయవద్దని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నివాసంపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దాడి జరిపిన నేపథ్యంలో, శుక్రవారం మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను వెస్ట్ మారేడ్‌పల్లిలోని నివాసంలో ముందస్తు చర్యలలో భాగంగా, మారేడ్‌పల్లి CI నోముల వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు.

బయటకు వెళ్ళకుండా అడ్డుకున్నారు. తన హెల్త్ బాగోలేదని, డాక్టర్ వద్ద అపాయింట్ మెంట్ ఉన్నదని వెళ్లాలని తలసాని శ్రీనివాస్ యాదవ్ వివరించినా పోలీసులు వినలేదు. కారు ఎక్కకుండా అడ్డుకున్నారు. దీంతో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఇంట్లోనే ఉండిపోయారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాడులు, ప్రతిదాడులు ప్రజాస్వామ్యంలో సరైనవి కావన్నారు. దాడులు చేయడం, రెచ్చగొట్టడం వంటి చర్యలతో ప్రశాంతంగా ఉన్న హైదరాబాద్ నగరంలో శాంతిభద్ర



తలకు విఘాతం కల్పించవద్దని అన్నారు. సమస్యకు పరిష్కారం చూడకుండా అరెస్ట్ లు, అడ్డుకోవడాలు తగదన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే , హైదరాబాద్ నగర ప్రతిష్ట దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు.

హౌస్ అరెస్ట్ అయిన వారిలో తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు రాంగోపాల్ పేట, మోండా మార్కెట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, ఆకుల హరికృష్ణ, కిషోర్ తదితరులు ఉన్నారు. సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులను కూడా పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు.

6

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 14, సెప్టెంబర్ 2024 ||


## స్వామీ... రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

● టీడీపీ సెంట్రల్ ఆఫీసులో గణపతికి విశేష పూజలు

**మంగళగిరి, మహానాడు:**

వినాయక చవితి వేడుకల్లో భాగంగా బ్రహ్మాండ స్వరూపమైన లంబోధరుడికి తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మండపంలో శుక్రవారం విశేషంగా పూజలు నిర్వహించారు. భక్తులకు ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమంలో పాల్గొన్న నేతలు మాట్లాడుతూ.. ఆది గణపతి దయతో అంతా శుభం జరగాలని కోరుకున్నట్టు తెలిపారు. పాడి పంటలతో రైతులు, చేతుల నిండా పనులతో కార్మికులు, ఆనందంగా ఉండాలని.. రాష్ట్ర ప్రజలు సుఖంగా ఉండాలని.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి యువనాయకుడు లోకేష్, కూటమి నేతల పాలనలో రాష్ట్రంలో పరిశ్రమల నిర్మాణం ఊపందుకొని, అభి



వృద్ధిలో ఏపీ ముందుండాలని వేడుకున్నట్టు తెలిపారు. ఏవీ రమణ, ధారపనేని నరేంద్రబాబు, బుచ్చిరాంప్రసాద్, బొద్దులూరి వెంకటేశ్వరావు, చంద్రారెడ్డి, చప్పిడి రాజశేఖర్, దామోదర్ రాజు, కుమార్ చౌదరి, పార్టీ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.











## జగ్గయ్యపేటలో వైసీపీకి షాక్!

● టీడీపీలోకి మున్సిపల్ చైర్మన్

● రాఘవేంద్ర సహా వార్డు కౌన్సిలర్లు

● కండువాకప్పి ఆహ్వానించిన మంత్రి లోకేష్

**అమరావతి, మహానాడు:**

వైసీపీకి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. వైసీపీ సిద్ధాంతాలు, ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ రెడ్డి విధ్వంసక విధానాలు నచ్చక పలువురు ఆ పార్టీని వీడుతున్నారు. తాజాగా ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటలో ఆ పార్టీకి తగిలింది. అక్కడి మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, ఆయన తండ్రి రంగాపురం నర్సింహారావు మంత్రి నారా లోకేష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ(టీడీపీ)లో చేరారు. వారితో పాటు ఏడో వార్డు కౌన్సిలర్ పూసపాటి సీతారావమ్మ దంపతులు, 31వ వార్డు కౌన్సిలర్ గింజుపల్లి వెంకట్రావు, కుమారుడు కృష్ణ, 23వ వార్డు కౌన్సిలర్ డి.రమాదేవి దంపతులు టీడీపీలో చేరారు. ఉండవల్లి నివాసంలో వీరందరికీ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ పడని విధంగా భారీ వర్షాలు కురిశాయి. ప్రభుత్వ అప్రమత్తంగా వ్యవహరించి బాధితులకు అండగా నిలిచింది. వరదలోనూ జగన్ రెడ్డి బురద రాజకీయాలు చేశారని మండిపడ్డారు.





## వరద బాధితులకు విరాళాలు

● మంత్రి లోకేష్‌కు అందజేసిన ప్రముఖులు

**ఉండవల్లి, మహానాడు:**

వరద బాధితులను ఆదుకునేందుకు ఉండవల్లిలోని నివాసంలో మంత్రి నారా లోకేష్‌ని కలిసి పలువురు ప్రముఖులు విరాళాలు అందజేశారు. తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ నేతృత్వంలో స్వచ్ఛందంగా ప్రజలు, దాతలు, వివిధ సంఘాలు, వ్యాపార సంస్థలు, విద్యాసంస్థల నుంచి సేకరించిన విరాళం రూ.1.63 కోట్లు, గుంటూరుకు చెందిన సిమ్స్ గ్రూప్ ఆఫ్ ఇన్ స్టిట్యూషన్స్ ఎండీ, సెక్రటరీ కరస్పాండెంట్ భీమనాథం భరత్ రెడ్డి, శివ శిరీష రూ.10 లక్షలు, గుంటూరుకు చెందిన ఆరుషి ఇన్ ఫ్రా అండ్ డెవలపర్స్ అధినేత యెండ్లూరి సత్యనారాయణ రూ.లక్ష, గుంటూరు మాజీ డిప్యూటీ మేయర్ షేక్ గౌస్ రూ.50వేలు, విజయవాడకు చెందిన ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ (ఏపీపీయూఎస్ఎంఏ) ప్రతినిధులు రూ.10 లక్షలు, గుంటూరుకు చెందిన పీఎస్ఆర్ ఇన్‌ఫ్రా అధినేత బి.శ్రీనివాస రావు రూ.5 లక్షలు, విజయవాడకు చెందిన మొక్కపాటి సత్యనారాయణ రూ.2,42,764,

కర్నూలుకు చెందిన పి.రాజశేఖర్ రూ.లక్ష, మంగళగిరికి చెందిన దివి పిచ్చేశ్వరరావు రూ.50 వేలు అందజేశారు. వరద బాధితులకు అండగా నిలిచిన దాతలకు మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.









జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 14, సెప్టెంబర్ 2024 ‖



## వరద బాధితులకు నిత్యావసర సరుకులు అందజేసిన ఎమ్మెల్యే తాతయ్య

జగ్గయ్యపేట,మహానాడు:
పట్టణంలోని నాగమయ్య బజారులో వరద ముంపుకు గురైన బాధితులకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సూచనలతో రాంకో సిమెంట్స్, వరద బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య చేతుల మీదుగా అందజేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ నూకల కుమార రాజా, పున్న ఉపేంద్ర, రాంకో సిమెంట్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు .





## కార్యకర్తలకు బుద్దా వెంకన్న వరద సాయం

హైదరాబాద్,మహానాడు:
విజయవాడ వరద ఉధృతికి చాలా మంది సర్వం కోల్పోయారు. టీడీపీ ప్రతి పక్షంలో ఉండగా, పోరాటాలు చేసిన మా కార్యకర్తలు తీవ్రంగా నష్టపోయారు.ప్రజల బాధలు, కష్టాలు చూసి ఆవేదన కలిగింది. కూలి పనులు చేసుకునే పేదవారు అయితే మొత్తం కోల్పోయారు. నా వంతు బాధ్యతగా సీఎం రిలీఫ్ ఫండ్ కు ఐదు లక్షల రూపాయలు విరాళం ఇచ్చాను

ఇప్పుడు టీడీపీ కోసం పని చేసిన నా కార్యకర్తలను ఆదుకునేందుకు ముందుకు వచ్చా. వారి ఇళ్లల్లో టీవీలు, ఫ్రిజ్‌లు, ఇతర గృహోపకరణాలు నష్టపోయారు. వారందరికీ నా సతీమణి బుద్దా భూలక్ష్మి, అల్లుడు కాండ్రేగుల రవీంద్ర ద్వారా ఈ వస్తువులు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశా. నాకు వైరల్ ఫీవర్ కారణంగా హైదరాబాద్ లోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నా.నేను రాలేకపోయినా.. టీడీపీ కోసం పనిచేసిన కార్యకర్తలకు నావంతుగా ఈ సాయం అందిస్తున్నాను ఇంక ఎవరైనా నాతో కలిసి నడుస్తూ పార్టీ కోసం పని చేసి, వరదల్లో నష్టపోతే నా దృష్టికి తీసుకురండి.వారందరికీ తప్పకుండా నా వంతుగా సాయం అందిస్తాను.

## అది బీఆర్ఎస్‌లో కొట్లాట? మాకేం సంబంధం?

- నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి

హైదరాబాద్,మహానాడు:



బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతలు ఒకే పార్టీలో పరస్పరం దాడులు చేసుకుంటూ, కాంగ్రెస్ పార్టీపైనా, ప్రభుత్వం పైనా నిందలు మోపుతూ హైదరాబాద్‌లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారుతెలంగాణ ప్రజాస్వామ్య వాతావరణంలో బీఆర్ఎస్ నేతలు తమ స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తూ ప్రజలను ప్రభావితం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

తమను, తమ పార్టీ సభ్యులను నియంత్రించుకోకుంటే, హైదరాబాద్‌లో శాంతిని నెలకొల్పేందుకు ప్రభుత్వం జోక్యం చేసుకోవడం తప్పదు. నగర ప్రతిష్టను దెబ్బతీస్తోందని, ఐటీ నిపుణులు, పారిశ్రామిక వేత్తల్లో భయాందోళనకు గురవుతున్నారు. ఇలాంటి వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు.

గత పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉండి తెలంగాణ ప్రజల పక్షాన ప్రజాస్వామ్యయుతంగా పోరాడాం. ఈరోజు బీఆర్ఎస్ నాయకులు చేస్తున్నట్టు మేం ఎప్పుడూ పోలీసులపై దాడి చేయలేదు. బీఆర్ఎస్ నాయకులు మరియు వారి సభ్యులు ఆత్మపరిశీలన చేసుకుని దిద్దుబాటు చర్యలు తీసుకోవాల్సిన సమయం ఇది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కేందుకు గత దశాబ్ద కాలంగా బీఆర్ఎస్ చేసిన పనిని తెలంగాణ ప్రజలు మరిచిపోలేదు.

## వర్గీకరణ కమిటీకి దామోదర్‌ను చైర్మన్‌గా వేయరా?

- ఉత్తమ్ కుమార్ రెడ్డిని నియమించడంలో ఆంతర్యం ఏమిటి?
- కమిటీ రద్దు చేయాలి
- కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా.ఎర్రోళ్ల శ్రీనివాస్

హైదరాబాద్,మహానాడు:



ఎస్సీ వర్గీకరణ పై ఆరుగురు సభ్యులతో కమిటీ వేస్తే, ఆ కమిటీకి మా ఎస్సీ నాయకులు, మంత్రి దామోదర రాజనర్సింహని కమిటీ చైర్మన్‌గా నియమించకపోవడం దారుణం. ఎస్సీ వర్గాల సమస్యలు తెలిసిన నాయకుడిని కాకుండా, ఉన్నత వర్గానికి చెందిన ఉత్తమ్ కుమార్ రెడ్డిని నియమించడంలో మీ ఆంతర్యం ఏమిటి?

ఒక రెడ్డి కులస్తుడు చైర్మెన్‌గా ఉన్న ఈ కమిటీ వల్ల, మాకు ఏం ప్రయోజనం జరుగుతుంది? ఎస్సీ వర్గాల ఆకాంక్షలు ఎలా నెరవేరుతాయి? వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం వేసిన కమిటీ చైర్మన్ వెంటనే మార్చాలి. మాదిగ నాయకుడునే చేర్మన్‌గా వేయాలి. ఈ కమిటీ రద్దు చేయాలి.

## కొల్లు రవీంద్రకు హైకోర్ట్‌లో ఊరట

- పాస్‌పోర్ట్‌ను పునరుద్ధరించాలని హైకోర్ట్ ఆదేశాలు

అమరావతి,మహానాడు:



మంత్రి కొల్లు రవీంద్రకు హైకోర్ట్‌లో ఊరట లభించింది. క్రిమినల్ కేసులతో సంబధం లేకుండా రవీంద్ర పాస్ పోర్ట్‌ను పునరుద్ధరించాలని హైకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 20వ తేదిన మంత్రి విదేశాలకు వెళ్తుండటంతో వెంటనే క్లియర్ చేయాలని న్యాయస్థానం ఆదేశించింది.

## ప్రభుత్వ శాఖల్లో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక

- వేగవంతంగా అమలుచేయండి: సిఎస్

అమరావతి,మహానాడు:



వివిధ ప్రభుత్వ శాఖల్లో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కింద ఆర్థికేతర మరియు స్వల్ప కాలంలో పరిష్కరించ గలిగిన అంశాలను వేగవంతంగా పూర్తి చేసేందుకు వెంటనే ఆయాశాఖలు తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశించారు. 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలుపై శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో వైద్య,ఆరోగ్య,హెూం, జిఏడి,న్యాయ, దేవాదాయ ధర్మాదాయ, ప్రణాళిక, ఎక్సైజ్, జల వనరులు, మైన్స్ అండ్ జియాలజీ, ఇంధన, వ్యవసాయ, సహకార,పశుసంవర్థక, మత్స్య,గ్రామ,వార్డు సచివాలయ, సాంఘిక,బిసి,మైనార్టీ,ఇబిసి సంక్షేమం,చేనేత జౌళి శాఖలకు సంబంధించిన ప్రాధాన్యత అంశాలు,ముఖ్యంగా 100 రోజుల్లో పరిష్కరించ గలిగే ఆర్థికేతర పరమైన అంశాలకు సంబంధించి సమీక్షించారు.

వివిధ ప్రభుత్వ శాఖల్లో సత్వర పరిష్కారానికి అవకాశం ఉన్న మరియు ఆర్థికేతర అంశాలకు చెందిన వివిధ ప్రజా సమస్యలు లేదా ఇతర అంశాలను 100 రోజుల్లోగా పరిష్కరించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు.అనంతరం శాఖల వారీగా 100 రోజుల్లో పరిష్కరించ దగ్గ ప్రాధాన్యతాంశాలపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశిచారు.

## కష్టం విలువ తెలిసిన గొప్ప మనసు మన రైతుల సొంతం

- దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కు వరద సహాయక చర్యల నిమిత్తం రూ. 50వేల రూపాయల విరాళాన్ని అందించిన పెదపాడు మండలం సత్యవోలు రైతులు
- అభినందించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని

పెదవేగి,మహానాడు:
ఒక వరి గింజ పండించటం కోసం ఎంతో కాలం కష్ట పడే రైతులకు కష్టం యొక్క విలువ తెలుసు కాబట్టే, రైతులు సైతం కూటమి ప్రభుత్వం తరపున వరద సహాయక చర్యల్లో తమ వంతు భాగస్వామ్యం అవుతున్నారని, వరద సహాయక చర్యల నిమిత్తం స్వచ్ఛందంగా తరలి వచ్చి విరాళాలు అందిస్తున్న ప్రతి ఒక్కరినీ ప్రత్యేకంగా అభినందిస్తునట్లు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.

దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఉదయం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌నీ పలువురు కూటమి నాయకులు, అధికారులు, ప్రజలు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చాలు అందించారు.

నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దృష్టికి తీసుకురాగా సత్వరమే వాటిని పరిష్కరించేలా సంబంధిత



అధికారులకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆదేశాలు జారీ చేశారు.

పెదపాడు మండలం సత్యవోలు గ్రామానికి చెందిన రైతులు, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ని, క్యాంపు కార్యాలయంలో కలిసి వరద సహాయక చర్యల నిమిత్తం రూ.50 వేల రూపాయల విరాళాన్ని అందచేసారు.

ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ.. వరద సహాయక చర్యల్లో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎంతో అండగా నిలిచిందని, దెందులూరు నియోజక వర్గంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి వరద వల్ల నష్ట పోయినా ప్రజలకు తమ సేవలు అందించారని అన్నారు. వరద సహాయక చర్యల కోసం పెదపాడు మండలం సత్యవోలు గ్రామ రైతులు రూ.50 వేలు విరాళం అందించటం ఎంతో అభినందనీయం అని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు), లావేటి శ్రీనివాస్, బొప్పన సుధా, నంబూరి నాగరాజు, పార్టీ నాయకులు తాతా సత్యనారాయణ, ఉప్పలపాటి రాం ప్రసాద్, ఎంపిటిసి నాగరాజు, రావడి గాంధీ సహా పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.








## చంద్రబాబు చర్యలు ఆదర్శనీయం

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి
- పారిశుద్ధ్య కార్మికులకు బీజేపీ సన్మానం

విజయవాడ,మహానాడు:
భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి చేతుల మీదుగా పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ.. విజయవాడ, గోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాల్లో వర్షాలు, వరదలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గత పదిరోజులుగా విజయవాడలో ఎక్కువ భాగం ముంపులోనే ఉంది. ఇప్పటికే కొంత నీరు నివాసాల మధ్యలోనే ఉన్నాయి.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సహాయక చర్యలపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు.

సీఎం చంద్రబాబు కలెక్టర్ ఆఫీస్ లోనే ఉంటూ.. పర్యవేక్షణ చేస్తూ తీసుకున్న చర్యలు ఆదర్శనీయం. ముఖ్యమంత్రిగా పూర్తి బాధ్యతలు తీసుకుని పని చేసిన చంద్రబాబుకి బీజేపీ పక్షాన అభినందనలు చెబుతున్నాం. క్షేత్ర స్థాయిలో ప్రతి అంశాన్ని పరిశీలించి వరద బాధితులకు అండగా ప్రభుత్వం నిలిచింది. వరద అనంతర చర్యలు కూడా వేగంగా జరగడం గొప్ప విషయం.

వేలాది మంది పారిశుద్ధ్య కార్మికులను రంగంలోకి దించి.. ఎప్పటికప్పుడు ఆయా ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ విపత్తులో కీలక పాత్ర పోషించిన కొంతమంది పారిశుద్ధ్య కార్మికులను, బీజేపీ పక్షాన సన్మానించి.. ధన్యవాదాలు చెబుతున్నాం. ఈ వరదల నుంచి ప్రజలను గట్టెక్కించేందుకు ప్రభుత్వ అధికారులు, రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు అందరూ బాగా పని చేశారు.


ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మీడియా ఇంచార్జ్ పాతూరి నాగభూషణం, బీజేపీ రాష్ట్ర కార్యాలయ ప్రతినిధి భాస్కర్, బిజెపి NTR జిల్లా ప్రధాన కార్యదర్శులు కోలపల్లి గణేష్, భోగవల్లి శ్రీధర్, మాదాల రమేష్,బిజెపి NTR జిల్లా మహిళా నాయకులు ఎర్ర సునీత, బొమ్మదేవర రత్న కుమారి, శాంతి, చిగురుపాటి లక్ష్మి, బిజెపి మైలవరం నియోజకవర్గం కన్వినర్ నూతలపాటి బాలకోటేశ్వరరావు, బిజెపి జిల్లా కోశాధికారి అవ్వారు బుల్లబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాల్ని పిల్లర్లు సహా నేలమట్టం చేయాలి

- లేదంటే ఆందోళన తప్పదు
- సిరిపురపు శ్రీధర్ శర్మ హెచ్చరిక

అమరావతి, మహానాడు:
ప్రభుత్వ అధికారులు చాలామంది తాము ఇంకా జగన్ ప్రభుత్వంలోనే పని చేస్తున్నామని, అరాచకాలకు, అక్రమాలకు పాల్పడుతున్నారు... చంద్రబాబు ప్రభుత్వం అటువంటి అధికారులు తీరు మారేలా కఠిన చర్యలు చేపట్టాలి.. లేనిపక్షంలో ప్రజలకు తీవ్రస్థాయిలో నష్టం జరుగుతుందని బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ అన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడారు. గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, మేయర్ గుంటూరు నగరంలో బస్సులు తిరగని ప్రాంతాల్లో కూడా 20 చోట్ల బస్సు బే నిర్మాణాలకు భవానీ యాడ్ ఏజెన్సీకి 33 ఏళ్ళపాటు మున్సిపల్ రోడ్లను లీజుల పేరుతో ఎలా అనుమతులు ఇచ్చారని శ్రీధర్ నిలదీశారు. కౌన్సిల్ సమావేశాలలో ఈ బస్సు బేలపై తీర్మానాలను రెండుసార్లు సభ్యులు వ్యతిరేకించిన సరే అనుమతులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. బస్ బేల పేరుతో నడిరోడ్లపై షాపులు నిర్మాణాలకి 150 గజాల రోడ్డుని అనుమతులు ఎలా ఇస్తారన్నారు.

గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్‌కు కూతవేటు దూరంలో, గాంధీ పార్క్ ఎదురుగా నడి రోడ్డుని ఆక్రమించి అర్ధరాత్రి పూట నిర్మిస్తున్న ఈ బస్సు బేస్లాబ్ అక్రమ నిర్మాణంపై శ్రీధర్ ఆందోళన చేయడంతో మున్సిపల్ అధికారులు నిన్న అర్ధరాత్రి దిద్దుబాటు చర్యలు చేపట్టారు. ప్రొక్లయినర్ తీసుకొచ్చి నిర్మాణానికి అడ్డుగా




కట్టిన పరదాలను, స్లాబ్ నిర్మాణానికి వినియోగించే ఇనుము, సెంట్రింగ్ చెక్కలను, బాదులను తొలగించారు. అలాగే, నగరంలో ఇప్పటివరకు నిర్మించిన నిర్మాణాలను కూల్చివేయకపోతే ఉద్యమం తప్పదన్నారు.

బిల్లింగ్ స్లాబ్ కోసం రోడ్డును ఆక్రమించి నిర్మించిన సిమెంట్ పిల్లర్స్ ని కూడా తక్షణమే నేలమట్టం చేయాలని శ్రీధర్ డిమాండ్ చేశారు.

## మీటింగ్ పెట్టుకునే హక్కు కూడా లేదా?

- ఇందిరమ్మ రాజ్యంలో ఎమర్జెన్సీ రోజులను గుర్తు తెస్తున్నారు
- బీఆర్ఎస్ నేతలంటే ముఖ్యమంత్రి వెన్నులో ఎందుకంత వణుకు?
- కాంగ్రెస్ గూండాలను వదిలి బీఆర్ఎస్ నేతల అరెస్టులా? సిగ్గు...సిగ్గు
- అక్రమ నిర్బంధాలు...హౌస్ అరెస్టులపై వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం

హైదరాబాద్,మహానాడు:
రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నేతలను పోలీసులు ఎక్కడికక్కడ హౌస్ అరెస్ట్ లు, గృహ నిర్బంధాలు చేయటంపై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న బీఆర్ఎస్ నేతలను అర్ధరాత్రి వరకు అక్రమ అరెస్ట్ లు చేసి, రాష్ట్రవ్యాప్తంగా హౌస్ అరెస్టులు చేస్తారా ? అంటూ మండిపడ్డారు.



ప్రజాపాలనలో ప్రతిపక్షాలు మీటింగ్ పెట్టుకోవటానికి కూడా అనుమతి లేదా? అని నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ ఆనాటి ఎమర్జెన్సీ రోజులను అమలు చేస్తున్నారని కేటీఆర్ దుయ్యబట్టారు. బీఆర్ఎస్ పార్టీ సమావేశం పెట్టుకుంటే ముఖ్యమంత్రికి వెన్నులో వణుకెందుకని కేటీఆర్ ప్రశ్నించారు.

ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేసిన అరికెపూడి గాంధీ అనుచరులైన కాంగ్రెస్ గూండాలను వెంటనే అరెస్ట్ చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. దాడి చేసిన వారిని వదిలేసి బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయడం ఈ ప్రభుత్వం దిగజారుడు విధానాలకు నిదర్శనమని మండిపడ్డారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, బీఆర్ఎస్ నేతలపై ప్రభుత్వం జులుం చేయటాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించమన్నారు.

తెలంగాణలో గతంలో ఎప్పుడూ లేని విధంగా ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై దాడులకు దిగే సంస్కృతిని తీసుకొచ్చారని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా అక్రమంగా ముందస్తు అరెస్టులు చేసిన తమ పార్టీ నేతల్ని బేషరతుగా విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన మంత్రి గొట్టిపాటి

విజయవాడ,మహానాడు:
రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వరరావుతో కలిసి విజయవాడలోని సింగ్ నగర్‌లో పర్యటించారు. వరద ప్రభావిత ప్రాంతాలు అయిన పలు డివిజన్లలోని సుమారు 3,500 కుటుంబాలకు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి కుమారుడు విష్ణుశ్ రెడ్డి బాధితుల కోసం పంపిన నిత్యవసర సరుకులు అందజేశారు.



ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ... చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వరదలు విజయవాడను ముంచెత్తాయి. ఇంత విపత్తు సంభవించినప్పటికీ చంద్రబాబు నాయుడు ముందు చూపుతో సమర్ధవంతంగా ఎదుర్కున్నాము. సీఎం చంద్రబాబు నాయుడు కలెక్టరేట్ లో ఉంటూ... మంత్రులను, అధికార యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు సమన్వయం చేస్తూ బాధితులకు అండగా నిలిచారు.

వరదలతో నష్టపోయిన వారిని ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుంది. ఇందుకు సంబంధించి వరద నష్టం అంచనాకు కూడా ప్రత్యేక బృందాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. అంచనాలు పూర్తి కాగానే పరిహారం అందిస్తామని అన్నారు. వరద బాధితులకు సాయంగా కందుల విష్ణుశ్ రెడ్డి నిత్యవసర సరుకులను పంపిణీకి ముందుకు రావడంపై మంత్రి అభినందించారు.


జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 14, సెప్టెంబర్ 2024 ‖





భాష్యం విద్యా సంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ వరద బాధితుల సహాయార్ధం రూ.4 కోట్లలను సెక్రటేరియట్లో నారా చంద్రబాబు నాయుడుకి అందించారు.

## పోలీస్ కస్టడీకి నందిగం సురేశ్

- అనుమతించిన కోర్టు



**మంగళగిరి, మహానాడు:** నందిగం సురేశ్ ను పోలీస్ కస్టడీకి స్థానిక కోర్టు అనుమతి మంజూరు చేసింది. రెండు రోజులపాటు సురేష్ ను పోలీసులు విచారిస్తారు. ఈ నెల 15 నుంచి 17 వరకు సురేష్ విచారణకు కోర్టు అనుమతి ఇచ్చింది. టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో నందిగం సురేష్ ను పోలీసులు అరెస్టు చేసిన విషయం విదితమే. గుంటూరు జిల్లా జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న నందిగం సురేష్ను మంగళగిరి గ్రామీణ పీఎస్ లోనే విచారణకు కోర్టు అనుమతి ఇచ్చింది.

# రోడ్ల మరమ్మతులకు రూ.186 కోట్లు

- వివిధ జిల్లాల్లో గుంతలు పూడ్చే పనులకు మరో రూ. 290 కోట్లు
- టెండర్ ప్రక్రియ పూర్తి చేసి వర్షాలు తగ్గిన వెంటనే పనులు
- ఆర్.ఓ.బీలపూర్తికి భూసేకరణ కోసం నిధుల విడుదల
- రూ.65 వేల కోట్లతో జరుగుతున్న నేషనల్ హైవే పనులను టార్గెట్ పెట్టుకోవాలి
- రోడ్లు అండ్ భవనాల శాఖ సమీక్షలో అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం



**అమరావతి, మహానాడు:**

భారీ వర్షాలు, వరదలతో దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు రూ.186 కోట్లు విడుదల చేస్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. అదే విధంగా రహదారుల్లో ప్రధాన సమస్యగా ఉన్న పాత్ హెూల్స్ పూడ్చేందుకు మరో రూ.290 కోట్లు కూడా మంజూరు చేస్తున్నట్టు సీఎం తెలిపారు. టెండర్లు ప్రక్రియ పూర్తి చేసి వర్షాలు తగ్గిన వెంటనే ఈ పనులు ప్రారంభించాలని సీఎం అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అదే విధంగా ఆర్వోబీల పూర్తికి భూసేకరణ కోసం అవసరమైన రూ.42 కోట్ల నిధుల విడుదలకు కూడా అంగీకారం తెలిపారు.

రాష్ట్రంలో రూ.65 వేల కోట్లతో జరుగుతున్న నేషనల్ హైవే పనులను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ శాఖతో సమన్వయం చేసుకుంటూ పనులు వేగంగా పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారు. ప్రతి మూడు నెలలకు ఎంత పని పూర్తి చేయగలం అనేది మదింపు చేసుకుని టార్గెట్ పెట్టుకుని పనులు పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్ర రోడ్లు-భవనాల శాఖపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం సమీక్ష చేశారు. రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి, వివిధ ప్రాజెక్టుల స్థితిగతులపై రివ్యూ చేశారు. సచివాలయంలో జరిగిన ఈ సమీక్షలోమంత్రి బిసి జనార్ధన్ రెడ్డితో పాటు ఆ శాఖ అధికారులు పాల్గొన్నారు.


రాష్ట్రంలో ఎడతెరపి లేకుండా కురిసిన భారీ వర్షాలు, వరదలతో రోడ్ నెట్ వర్క్ కు తీవ్ర నష్టం జరిగిందని సిఎం అన్నారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల అసలే అంతంత మాత్రంగా ఉన్న రోడ్ల దుస్థితి మరింత దారుణంగా తయారు అయ్యిందని సిఎం అన్నారు. వరదల కారణంగా దెబ్బతిన్న దాదాపు 4,565 కి.మీ రోడ్లలో మరమ్మతు పనులు చేసేందుకు రూ.186 కోట్లు, వివిధ జిల్లాల్లో గుంతలు పూడ్చడం కోసం రూ.290 కోట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. డ్రోన్, లైడార్ సాంకేతిక సహాయంతో దెబ్బతిన్న రహదారుల నష్టాన్ని అంచనా వేసి పనుల చేయాలని ఆదేశించారు. సేతు బంధన్ ప్రాజెక్టు ద్వారా నిర్మిస్తున్న ఆర్వోబీల భూ సేకరణ కోసం పెండింగ్ లో ఉన్న రూ.42 కోట్లు వెంటనే విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఆ పనులు వెంటనే పూర్తి చెయ్యాలని సూచించారు.

కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని సేతుబంధన్, గతి శక్తి వంటి పథకాల ద్వారా రాష్ట్రంలో చేపట్టిన అన్ని ఆర్వోబీలను త్వరగా చేపట్టి పూర్తి చేయాలని అన్నారు. జాతీయ రహదారుల కాంట్రాక్టర్లు కొందరు సక్రమంగా పని చేయడం లేదని, పనితీరు మార్చుకోకపోతే నిబంధనల ప్రకారం చర్యలకు వెనుకాడవద్దని తెలిపారు.

అమరావతి ఔటర్ రింగ్ రోడ్, వైజాగ్ నుండి మూలాపేట, విజయవాడ తూర్పు బై పాస్, విజయవాడ -హైదరాబాద్, హైదరాబాద్ -బెంగుళూరు హైవేల విస్తరణ, హైదరాబాద్ నుండి అమరావతి వరకు కొత్త గ్రీన్ ఫీల్డ్ కారిడార్ కు సంబంధించి ప్రణాళికలు నేషనల్ హైవే అథారిటీ ద్వారా చేపట్టాలని సీఎం కోరారు.

## క్లెయిమ్‌ల పరిష్కారంలో
# వేగంతో పాటు సరైన న్యాయం అవసరం

- మానవతా కోణంలోనూ బాధితులకు సహాయసహకారాలు అందించాలి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయాల్సిందంతా చేస్తున్నాయి
- ఇన్సూరెన్స్, బ్యాంకులు సేవలందించాలి
- సంస్థలపై విశ్వసనీయత పెరిగేలా కృషిచేయాలి
- ఏడు రోజుల్లో క్లెయిమ్‌లు పరిష్కరించాలి
- ఏ ఒక్కరికీ అన్యాయం జరగకూడదు... చివరి మైలు వరకూ న్యాయం అందాలి.
- సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



**విజయవాడ, మహానాడు:**

వరద బాధితులకు సంబంధించి క్లెయిమ్‌ల పరిష్కారంలో వేగంతో పాటు సరైన న్యాయం అవసరమని అదే సమయంలో మానవతా కోణంలోనూ బాధితులకు సహాయసహకారాలు అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరారు.

ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన శుక్రవారం సమీక్షా సమావేశం జరిగింది.

సమావేశంలో పాల్గొన్నా ఇన్సూరెన్స్ కంపెనీలు, బ్యాంకర్లు, ఎలక్ట్రానిక్ వస్తు కంపెనీల ప్రతినిధులు, అర్బన్ కంపెనీ ప్రతినిధులనుద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు ఏమన్నారంటే.. గతంలో ఎన్నడూలేని విధంగా విజయవాడకు వరద ముంపు ఎదురైంది. సంక్షోభ స్థితిలో ఉన్నవారికి మానవతా కోణంలో సహాయసహకారాలు అందించాల్సిన అవసరముంది. వినూత్న ఆలోచనలతో ప్రజలకు హాయసహకారాలు అందించాం. 110కి పైగా ఫైర్ ఇంజిన్లతో గృహాలు, రహదారులను శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేశాం. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల ఆస్తి నష్టాలకు సంబంధించి బీమా క్లెయిమ్‌ల సత్వర పరిష్కారానికి విజయవాడ సబ్‌కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రం ద్వారా న్యాయమైన సెటిల్‌మెంట్స్ జరిగేలా చూడాలి.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయాల్సిందంతా చేస్తున్నాయి. ఇదే విధంగా ఇన్సూరెన్స్ కంపెనీలు, బ్యాంకులు నిబద్ధతతో వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు సేవలందించాలి. వాహనాలు, గృహాలు, వ్యాపార వాణిజ్య ఆస్తుల నష్టాలకు సంబంధించి జరిగిన నష్టాలపై వచ్చిన ప్రతి క్లెయిమ్‌నూ సరైన విధంగా అసెస్ చేసి ఆ మేరకు పూర్తిస్థాయిలో సెటిల్‌మెంట్ చేయాలి. మొత్తంమీద పదిరోజుల్లో ఈ ప్రక్రియ పూర్తిచేసేం



దుకు కృషిచేయాలి. ప్రజలకు భరోసా కల్పించేలా, సంస్థ విశ్వసనీయత పెరిగేలా బాధిత ప్రజలకు సేవలందించాలి. మానవతా కోణంలోనూ సాయపడాలన్న దృక్పథంతో పని చేయాలి. సంక్షోభంలో ఉన్న ప్రజలను కష్టాల నుంచి గట్టెక్కించేందుకు తమవంతు సహకారం అందించాలి. ఫాస్ట్‌తో పాటు ఫెయిర్‌నెస్ ఉండాలి.

ష్ట గణన మదింపు సరైన విధంగా జరిగేలా చూడాలి. బాధితులు పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం చేసేలా సేవలందించడం ప్రధానం. సంతృప్తి స్థాయిని (level of satisfaction) తెలుసుకునేందుకు ఎప్పటికప్పుడు ఐవీఆర్ఎస్, ఫోన్ కాల్స్ ఇలా వివిధ మార్గాల ద్వారా డేటాను తెప్పించుకుంటా. ఏ ఒక్కరికీ అన్యాయం జరగకూడదు. చివరి మైలు వరకూ న్యాయం అందాలి. సర్వేను వేగవంతం చేయాలి. అవసరమైతే ఫీల్డ్ సర్వేయర్లను పెంచుకోండి. ఎట్టిపరిస్థితుల్లోనూ ఫోర్స్‌డ్ సెటిల్‌మెంట్స్ జరక్కూడదు. ఒకవేళ క్లెయిమ్‌ల పరిష్కారంలో నిబంధనలు ఉల్లంఘిస్తే ప్రభుత్వం పరంగా తగిన చర్యలకు ముందు కెళతాం.

### బాధితులను బ్యాంకులూ ఆదరించాలి

ప్రో యాక్టివ్‌గా బ్యాంకులు వరద ప్రభావిత ప్రజలకు సేవలందించాలని సీఎం కోరారు. రుణాల రీషెడ్యూలింగ్, రీస్ట్రక్చర్ వెసులుబాట్లను కచ్చితత్వంతో అమలుచేయాలి. కొల్లేటరల్ సెక్యూరిటీ వంటి నిబంధనలు లేకుండా చూడాలి. వడ్డీ విషయంలో అదనపు భారం అనేది లేకుండా చూడాలి. కొత్తగా నీడ్ బేస్డ్ లోన్స్ (అవసరం ఆధారిత రుణాలు)ను బాధితులకు అందించాలి.

పాడైన ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్ల విషయంలో కంపెనీలు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి. 100 శాతం లేబర్ ఛార్జీల్లో, 50 శాతం వరకు స్పేర్ పార్ట్స్‌లో రాయితీ కల్పిస్తూ సేవలందించాలి. ఇప్పుడు మీరు స్పందించే తీరే కస్టమర్లలో విశ్వసనీయతను పెంపొందిస్తుంది. మార్కెట్లో బ్రాండ్ నిలబడుతుంది. అవసరం మేరకు టెక్నీషియన్లను పెంచుకోండి. హైదరాబాద్, చెన్నై నుంచి కూడా వనరులను సమీకరించుకోండి. కష్టకాలంలో అన్ని మార్గాలద్వారా బాధిత ప్రజలకు అండగా నిలవాల్సిన అవసరముందని గుర్తుంచుకోండి.

అయిదు రోజుల్లోగా వచ్చిన ఫిర్యాదులన్నింటినీ పరిష్కరించేలా కంపెనీల సేవా కేంద్రాలు కృషిచేయాలి.

ఈ సమావేశంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, ముఖ్య కార్యదర్శి (ప్లానింగ్) పీయూష్ కుమార్, కలెక్టర్ డాక్టర్ జి.సృజన తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో వరద నష్టాల క్లెయిమ్‌ల పరిష్కారం, రుణాల రీషెడ్యూలింగ్, రీ స్ట్రక్చర్, మారటోరియం, అవసరం ఆధారిత కొత్త రుణాల మంజూరు, ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేరింగ్ తదితరాలపై చర్చించారు.



మద్దూరు గ్రామంలో తుపాను కారణంగా ముంపునకు గురైన వరద బాధితులకు ప్రభుత్వం అందించే నష్టపరిహారం మొత్తం 17 కుటుంబాలకు కొవ్వూరు నియోజకవర్గ శాసన సభ్యుడు ముప్పిడి వెంకటేశ్వరరావు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కిట్‌లో ఒక్కొక్కరికి 3 వేలు, 25 కేజీల బియ్యం పాకెట్, ఒక కేజీ ఉల్లిపాయలు, ఒక కేజీ కందిపప్పు, ఒక కేజీ బంగాళాదుంపలు, ఒక కేజీ ఆయిల్ ప్యాకెట్ ఉన్నాయి. ఈ కార్యక్రమంలో టుమెన్ కమిటీ సభ్యులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంజనేయుడి ఆశీస్సులు అందరికీ ఉండాలి

- ఎమ్మెల్యే జీవీ

**వినుకొండ, మహానాడు:** గుంటి ఆంజనేయ స్వామి ఆశీస్సులు వినుకొండ నియోజక వర్గం ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలపై నిండుగా ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆ స్వామి వారిని ప్రార్థించారు. ఎమ్మెల్యే పట్టణ శ్రీ గుంటి ఆంజనేయస్వామి ఆలయంలో శరావోదయ వ్రతం తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భద్రపద మాసం, దశమి శుక్రవారం పూర్వాషాడ నక్షత్రం ఇలా ఇవన్నీ ఒకే రోజు కలిసి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని



ఆలయంలో పూజలు నిర్వహించినట్టు ఆలయ అర్చకులు నారాయణం చార్యులు తెలిపారు. 21 రకాల పూలతో స్వామివారికి విశేష ఆకుపూజతో పాటుగా సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు ఆపకుండా స్వామివారికి అప్పాలతో నైవేద్యం సమర్పించినట్టు పేర్కొన్నారు. నైవేద్యం సమర్పణలో మహిళా భక్తులు విశేషంగా సేవలు అందించారని వివరించిన అర్చకులు ఇలా శరవోదయా వ్రతం చేస్తే అనుకున్న కోరికలు నెరవేరుతాయి అన్నారు. వినుకొండ మాజీ ఎమ్మెల్యే మల్లికార్జున రావు కూడా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఆలయ చైర్మన్ చుండూరు శ్రీమన్నారాయణతో పాటు ఎండోమెంట్ ఈవో హనుమంతురావులు వారి ఇరువురిని ఘనంగా సత్కరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

- ఎమ్మెల్యే మాధవి

**గుంటూరు, మహానాడు:** ప్రపంచవ్యాప్తంగా సాంకేతికత పెరిగిపోతోందని, ప్రపంచంతో పోటీగా స్థానిక విద్యార్థులు కూడా సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఎమ్మెల్యే గళ్ళా



మాధవి కోరారు. శుక్రవారం 32వ డివిజన్ శారదానికేతన్ స్కూల్ లో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో డిజిటల్ క్లాసెస్ కొరకు ఎల్ఈడి టీవీలు అందజేసే కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యి, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యారులు అందరూ కష్టపడి బాగా చదువుకోవాలని, జీవితాల్లో వెలుగులు నిండాలి అంటే ఒక విద్యతోనే సాధ్యమని గళ్ళా మాధవి తెలిపారు. ఇప్పుడు మొత్తం డిజిటల్ మారిపోయిందని, రాబోయే కాలం మొత్తం డిజిటల్ యుగంగా మారిపోతుందన్న దాంట్లో ఎటువంటి సందేహం లేదని, వీటికి అనుగుణంగా విద్యార్థుల కోసం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో డిజిటల్ క్లాసెస్ కొరకు ఎల్ఈడి టీవీలు అందజేయటం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్మాలపాటి శ్రీనివాసరావు, అయినవోలు బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అతిసారంతో ముగ్గురు మృత్యువాత పడడంపై స్పందించిన ప్రభుత్వం

- అధికారులతో మాట్లాడి ప్రస్తుత పరిస్థితి తెలుసుకున్న సీఎం

**అమరావతి, మహానాడు:**

నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో అతిసారం కారణంగా ముగ్గురు మృతిచెందారన్న సమాచారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. ఘటనపై అధికారులతో మాట్లాడారు. మరణాలు జరిగిన ప్రాంతంలో ప్రజల పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. ఘటనకు గల కారణాలపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని కోరారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించే ఏర్పాటు చేయడంతో పాటు....అవసరాన్ని బట్టి ఆ ప్రాంతంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని సూచించారు. అతిసారం ప్రబలిన అభ్యుదయ కాలనీలో పరిస్థితులను ఎప్పటికప్పుడు వైద్యాధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు.

సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ హన్సరాజ్ గంగారాం అహిర్.



## సత్తెనపల్లిలో కోడెల విగ్రహం ఏర్పాటు

- ఎమ్మెల్యే కన్నా ప్రకటన

**గుంటూరు, మహానాడు:**

శాసన సభ మాజీ స్పీకర్ కోడెల శివ ప్రసాదరావు విగ్రహాన్ని సత్తెనపల్లిలో ఏర్పాటు చేయనున్నట్టు మాజీ మంత్రి, సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రకటించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడారు. ఈ నెల 16వ తేదీన ఆయన ఐదో వర్ధంతి సందర్భంగా విగ్రహ పనులకు శంకుస్థాపన చేయనున్నట్టు వెల్లడించారు. అలాగే, పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్ కు ఆయన పేరు పెట్టనున్నామని, ప్రజా వేదిక వద్ద కోడెల వర్ధంతి సందర్భంగా పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, రాజకీయ పార్టీలు అనే అంశంపై లెక్చర్ కూడా ఉంటుందన్నారు. అనంతరం ప్రతిభా అవార్డులు కూడా ప్రదానం చేస్తామని చెప్పారు.



అధికారం పోయిన తర్వాత జగన్ కు మతిభ్రమించిందని, రాష్ట్రంలో ఇరిగేషన్ కు సంబంధించి జగన్ పట్టించుకున్న పాపాన పోలేదు. కాలువలో ఒక తట్టమట్టి కూడా తీయలేదు... దీంతో పై నుండి వరద వచ్చి పడిందన్నారు. జగన్ మోహన్ రెడ్డి పాలన పాపాలను సరిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు.

కూటమి ప్రభుత్వం వరద బాధితులకు ఇంటింటికి నిత్యావసర వస్తువులు అందిస్తోందని, బాధితులు బాధ పడుతుంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కన్నా కోరారు. మోసాలతో ప్రజలను మభ్య పెట్టొద్దని గత పాలకులకు హితవు పలికారు.

## దర్శి మండల సర్పంచ్‌లు దాతృత్వం

- రూ. లక్ష విరాళం అందజేత
- అభినందించిన గొట్టిపాటి లక్ష్మి

**దర్శి, మహానాడు:**

దర్శి నియోజకవర్గంలోని రాజకీయాలకితీతంగా పలువురు సర్పంచులు తెలుగుదేశం పార్టీ(టీడీపీ) దర్శి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిని శుక్రవారం తన నివాసంలో కలుసుకొని వరద బాధితులకు మేము సైతం అంటూ లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మీ ద్వారా బాధితులకు అందే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి తమ ఆర్థిక సహాయ నిధిని అందజేయాలని కోరారు. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ దాతృత్వంతో ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు రాజకీయాలకు అతీతంగా ముందుకు వచ్చిన అందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆమె అన్నారు. దర్శి అభివృద్ధికి కూడా అందరం కలిసికట్టుగా పనిచేద్దామని ఆమె పిలుపునిచ్చారు.

### సాయం ప్రకటించిన సర్పంచ్ ల వివరాలు...

- జముకులదిన్నె సర్పంచ్ మర్రి సత్యన్నారాయణ - 30 వేలు



- కొత్తపల్లి సర్పంచ్ బట్టు రాము యాదవ్ - 10 వేలు
- బండి వెలిగండ్ల సర్పంచ్ కుమారుడు వర్నే కాశీ - 10 వేలు
- రాజంపల్లి సర్పంచ్ కుమారుడు వనం విజయ్ - 10 వేలు
- మారెడ్డిపల్లి సర్పంచ్ జడల పెద్దన్న - 10 వేలు
- వెంకటాచలం పల్లి సర్పంచ్ అంకాల శ్రీను - 5 వేలు
- బొట్లపాలెం సర్పంచ్ యలమంద - 5 వేలు
- వెంకటాపురం సర్పంచ్ ఆరేటి శ్రీను - 5 వేలు
- దేవవరం సర్పంచ్ కొర్నెలు -5 వేలు
- మరికొందరు సర్పంచ్ లు - 10 వేలు

జనం గుండె చప్పుడు
# మహానాడు
9
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 14, సెప్టెంబర్ 2024 ‖




బీవీ రామకృష్ణ అండ్ స్కూల్ చిల్డ్రెన్, నలందా స్కూలు, రాజోలు రూ.1 లక్ష


విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు సచివాలయంలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసి రూ. 50 లక్షల విరాళం చెక్కుని అందజేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీ కంభంపాటి రామమోహనరావు.



ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.కోటి విరాళంగా అందించిన AMR India Ltd కంపెనీ. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి చెక్ ను అందజేసిన కంపెనీ ఎండీ మహేష్ కుమార్ రెడ్డి.



ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.50లక్షలు విరాళంగా అందించిన woxsen university. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి చెక్‌ను అందజేసిన యూనివర్సిటీ వ్యవస్థాపకులు ప్రవీణ్ కె పూల.






జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం, మంగళగిరిలో జనవాణి కార్యక్రమంలో శుక్రవారం ఉంగుటూరు ఎమ్మెల్యే శ్రీ పత్సమట్ల ధర్మరాజు గారు, ఎమ్మెల్సీ శ్రీ పిడుగు హరిప్రసాద్ గారు పాల్గొన్నారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు తమ సమస్యలను తెలిపి అర్జీలు ఇచ్చారు



ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.కోటి విరాళంగా అందించిన Western constructions. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి చెక్‌ను అందజేసిన ఆర్.సుదర్శన్ రెడ్డి, ఏ.పీ. సంజయ్ రెడ్డి.

ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.50లక్షలు విరాళంగా అందించిన నందమూరి బాలకృష్ణ.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి బాలకృష్ణ తరపున చెక్ ను అందజేసిన ఆయన కూతురు తేజస్విని.





ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.5కోట్లు విరాళంగా అందించిన డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీ. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి చెక్‌ను అందజేసిన డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వి. నారాయణరెడ్డి.



మహిళలపై కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు స్పీకర్‌ను కలిసి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ మహిళా నాయకులు.. కౌశిక్ రెడ్డిని ఎమ్మెల్యే పదవి నుంచి తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్ మహిళా నాయకులు..





## బోస్ నగర్‌లో వరద నీరు మొత్తం పంపింగ్ చేశాం

- మంత్రి నారాయణ

విజయవాడ, మహానాడు:
నగరంలో మొత్తం 32 వార్డుల్లో వరద వచ్చింది. 61 నుంచి 64 వార్డుల్లో స్వల్పంగా నీరు నిలవడంతో వరద



నీరు పంపింగ్ కు సమయం పట్టింది. జర్నలిస్టు కాలనీ మినహా మిగిలిన అన్ని ప్రాంతాల్లో నీరు పూర్తిగా తొలగిపోయిందని మంత్రి నారాయణ శుక్రవారం రాత్రి తెలిపారు. ఇంకా... ఆయన ఏమన్నారంటే.. సీఎం చంద్రబాబు ఒక్కసారి మాటిస్తే కట్టుబడి పనిచేస్తారు. సాయంత్రానికి మొత్తం నీరు తొలగిస్తామని చెప్పిన



విధంగా 8 గంటల్లో బోస్ నగర్ లో వరద నీరు మొత్తం పంపింగ్ చేశాం. 11 రోడ్లలో చుక్క నీరు కూడా లేకుండా తొలగించాం. రాత్రికి 11 ఫైర్ ఇంజిన్లతో రోడ్లన్నీ క్లీన్ చేస్తాం. జర్నలిస్టు కాలనీలో ఉన్న నీటిని రేపు పంపింగ్ చేసేలా ఏర్పాట్లు చేస్తున్నాం.

## కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించొద్దు

- సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, మహానాడు:
అభివృద్ధి పనుల టెండర్లు పొంది కాంట్రాక్టర్లు ఆ పనులు పూర్తి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించొద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో గడువులోగా పనులు పూర్తి చేయాల్సిందేనని స్పష్టం చేశారు.

పనులు చేయని కాంట్రాక్టర్లకు సంబంధించి పూర్తిస్థాయి రిపోర్ట్ 15 రోజుల్లోగా అందించాలని కోరారు. తప్పుడు రిపోర్ట్‌లు ఇస్తే అధికారులపైనా చర్యలు తప్పవన్నారు. ఈ మేరకు సీఎం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌పై అధికారులతో పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆ వివరాలివి...

జీహెచ్ఎంసీ పరిధిలో రోడ్లు, ఫుట్‌పాత్‌ల అభివృద్ధి, క్లీనింగ్, ఇతర పనుల్లో పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్న సీఎం. ట్రాఫిక్ స్ట్రీమ్ లైన్ చేయడంలో ట్రాన్స్ జెండర్‌లను వాలంటీర్స్‌గా ఉపయోగించుకునే అంశాన్ని పరిశీలించాలన్న సీఎం. హోమ్ గార్డ్స్ తరహాలో వారికి ఉపాధి కల్పించే చర్యలు తీసుకోవాలన్న సీఎం. ఆసక్తి ఉన్నవారి వివరాలను సేకరించాలని అధికారులకు ఆదేశించిన సీఎం. సమావేశానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.




రవీంద్ర భారతిలో రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో పొన్నం సత్తయ్య గౌడ్ 14వ వర్ధంతి సందర్భంగా పొన్నం సత్తయ్య జీవన సాఫల్య పురస్కారం ప్రదాన కార్యక్రమ దృశ్యాలు.



## జగన్ కేసులో హైకోర్టు సీరియస్

- కోర్టులను ప్రచార వేదికలుగా చేసుకుంటున్నారు
- కోర్టులను క్రీడా మైదానాలుగా భావిస్తున్నారా?
- కోర్టుల సమయాన్ని దుర్వినియోగం చేస్తున్నారు
- మూడో వ్యక్తి ఇంప్లీడ్ కావడం ఏంటి?

అమరావతి,మహానాడు:
కొందరు పిటిషనర్లు కోర్టుల సమయాన్ని దుర్వినియోగం చేస్తున్నారని హైకోర్టు ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టులను ప్రచార వేదికలుగా చేసుకుంటున్నారని మండిపడింది. ఇంప్లీడ్ పిటిషన్‌లో వాడిన భాషపై ఆగ్రహం వ్యక్తం చేసింది.


భద్రత పునరుద్ధరించాలని మాజీ సీఎం జగనే నేరుగా కోర్టుకు వచ్చారని, ఇందులో మూడో వ్యక్తి ఇంప్లీడ్ కావడం ఏంటని హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఇంప్లీడ్ పిటిషన్‌ను కొట్టేసి.. భారీగా ఖర్చులు విధిస్తామని హైకోర్టు ధర్మాసనం హెచ్చరించింది.

జగన్‌కు భద్రత కేసులో ప్రభుత్వ కౌంటర్‌కు రిప్లై వేసేందుకు గడువు కావాలని ఆయన తరఫు న్యాయవాది కోర్టును కోరారు.


ఈ పిటీషన్‌లో ఇండియన్ ముస్లిం లీగ్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ ఖాజా వలీ తాను కూడా ఇంప్లీడ్ అవుతానంటూ పిటిషన్ వేశారు. దీనిపై స్పందించిన హైకోర్టు ధర్మాసనం.. కోర్టును ప్రచార వేదికలుగా వాడుకుంటున్నారని వ్యాఖ్యానించింది. కోర్టులను క్రీడా మైదానాలుగా భావిస్తున్నారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది.

ఇంప్లీడ్ పిటీషన్‌లో వాడిన బాష పట్ల హైకోర్టు ధర్మాసనం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. కోర్టు హుందాతనాన్ని కాపాడాల్సిన బాధ్యత తమపై ఉందని స్పష్టం చేసింది.

ప్రధాన వ్యాజ్యంపై విచారణ అనంతరం, ఇంప్లీడ్ పిటిషన్ కొట్టివేసి భారీగా ఖర్చులు విధిస్తామని హెచ్చరించింది. జగన్ తరపు న్యాయవాది సుమన్ జోక్యం చేసుకుని.. ఇంప్లీడ్ పిటీషన్‌ను తాము కూడా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు.




కె.వి.ఎల్వీరాజు-డైరెక్టర్, ఏ.ఎన్.వీరారెడ్డి-ప్రెసిడెంట్, డెక్కన్ ఫైన్ కెమికల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.50 లక్షలు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైస్ మిల్లర్ల అసోసియేషన్ రూ.2 కోట్లు



డాక్టర్ పి. సత్యనారాయణ, ఎస్.ఆర్.ఎం యూనివర్సిటీ రూ.3 కోట్లు




ఏఎస్ఎన్ ప్రసాద్, ఛైర్మన్-సప్తగిరి గ్రామీణ బ్యాంక్ రూ.32 లక్షల 49 వేలు



మాజీ ఎమ్మెల్యే పుత్తంబాక భారతి - 3 గాజుల విరాళాలు

## పీఎస్ఆర్, రాణా, విశాల్ గున్నీపై కేసు నమోదు

- వైసీపీ నేత విద్యాసాగర్ మానసికంగా వేధించారు
- ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో నటి కాదంబరీ జిత్వానీ ఫిర్యాదు
- అప్రూవర్లుగా మారుతున్న విచారణాధికారులు
- బాసుల మాటే పాటించామని ఒప్పుకోలు
- వారి పేర్లు ఏసీపీకి వెల్లడి

విజయవాడ,మహానాడు:
జగన్ జమానాలో పోలీసుల వేధింపులకు గురైన ముంబయి నటి జిత్వాని, న్యాయం కోసం పోలీసుస్టేషన్ గడప తొక్కడంతోపాటు.. తనపై అప్పటి ఐపిఎస్ అధికారుల వేధింపులను, లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం సంచలనం సృష్టించింది. వేధింపులకు గురైన ముంబయి సినీ నటి కాదంబరీ జిత్వానీ శుక్రవారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో పలువురిపై ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు కాపీని సీఐ చంద్రశేఖర్‌కు అందజేశారు. తనను అక్రమంగా నిర్బంధించి, చిత్రహింసలకు గురి చేసినట్లు లిఖితపూర్వక ఫిర్యాదులో పేర్కొన్నారు. విద్యాసాగర్ తనను మానసికంగా వేధించారని ఆమె ఆరోపించారు.

ఆయనతోపాటు మరో ముగ్గురు ఐపీఎస్‌లు పీఎస్ఆర్ ఆంజనేయులు, కాంతిరాణా, విశాల్ గున్నీపై ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. విద్యాసాగర్ సహా ఐపీఎస్‌లపై పోలీసులు కేసు నమోదు చేశారు.



కాగా రాణా, విశాల్ గున్నీ నాయకత్వంలో జిత్వానీ కేసు దర్యాప్తులో పాల్గొన్న పోలీసులు.. ఇందులో తమకెలాంటి సంబంధం లేదని విచారణాధికారికి స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. తాము రాణా, గున్నీ ఆదేశాల మేరకే వ్యవహరించామని, వారి సూచనల మేరకే కేసు న మోదు చేయడంతోపాటు, దర్యాప్తు చేశామని నిజాలు వెల్లడించినట్లు సమాచారం.

అయితే వారి ఫిర్యాదులు, వాంగ్మూలం ప్రకారం.. రాణా, విశాల్ గున్నీని అరెస్టు చేసే అవకాశం కనిపిస్తోంది. ఆ సందర్భంలో వారిద్దరూ ఒకవేళ నాటి నిఘా దళపతి పీఎస్సార్ ఆంజనేయులు పేరు చెబితే, ఆయన కూడా ఈ కేసులో అరెస్టు కాక తప్పదని పోలీసువర్గాలు చెబుతున్నాయి. ఈ కేసులో పీఎస్సార్‌ను విచారించడం ఖాయమంటున్నారు. ఈ క్రమంలో ఫిర్యాదు ఎదుర్కొంటున్న ఐపిఎస్ అధికారులు హైకోర్టుకు వెళ్లి, ముందస్తు బెయిల్ తెచ్చుకునే అవకాశాలు లేకపోలేదు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 14, సెప్టెంబర్ 2024 ‖

## విధి నిర్వహణలో మృతి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ చంద్రానాయక్

# కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది

### హెూం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత

### ఆంధ్రా హాస్పిటల్‌కి వెళ్లి చంద్రానాయక్ పార్థివదేహానికి నివాళి పలికిన హెూంమంత్రి

### చిత్తూరు జిల్లా రోడ్డు ప్రమాదంపై హెూంమంత్రి ఆరా



**అమరావతి, సెప్టెంబర్, 13,మహానాడు:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి బందోబస్తు విధులకోసం వచ్చిన ఏఆర్ కానిస్టేబుల్ చంద్రా నాయక్ గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరమని హెూం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. సహచరులు ఎంతో శ్రమించి సీపీఆర్ చేసి కాపాడాలని ప్రయత్నించినా ఏఆర్ కానిస్టేబుల్ చంద్రానాయక్ (పీసీ 3570) అకాలమరణం చెందడం అత్యంత విషాదకరమన్నారు. చంద్రానాయక్ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని హెూంమంత్రి అనిత స్పష్టం చేశారు. సమాచారం తెలిసిన నిమిషాల్లోనే స్వయంగా వెళ్లి ఆంధ్రా హాస్పిటల్ లో కానిస్టేబుల్ చంద్రా నాయక్ పార్థివదేహానికి హెూంమంత్రి నివాళి పలికారు. అనంతపురం జిల్లాకు చెందిన చంద్రనాయక్ కుటంబ సభ్యులకు ఆమె తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

చిత్తూరు జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై హెూంమంత్రి వంగలపూడి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. డ్రైవర్ సహా పలువరు మృతి చెందడం శోచనీయమన్నారు.

ప్రమాదం జరిగిన తీరును ఆమె అధికారులను అడిగి తెలుసు కున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్స అందేలా చూడాలని ఆమె ఆదేశించారు.

## ‘ఆయుష్’కు పెరిగిన ఆయుష్షు!

మొదటిపేజీ తరువాయి..

పెంచడానికి మోదీ ప్రభుత్వం అంగీకరించిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఈ సంవత్సం జూలై లో కేంద్ర ఆయుష్ శాఖా మంత్రి, ఉన్నతాధికారుల్ని కలిసి గత ఐదేళ్లుగా రాష్ట్రంలో ఆయుష్ కార్యక్రమాలు నిర్లక్ష్యానికి గురైన తీరును వివరించి, వాటి అభివృద్ధికి తగు మేరకు కేంద్ర నిధుల్ని అందించాలని కోరినట్టు మంత్రి తెలిపారు. తమ విజ్ఞప్తిని అంగీకరించినందుకు ఆయన కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు.

రాష్ట్రంలో ఆయుష్ శాఖను బలోపేతం చేసేందుకు, ఆయుష్ వైద్య శాలల్లో మందుల సరఫరాకు, నిర్మాణ దశలో ఆగిపోయిన 50 పడకల ఆయుష్ ఆసుపత్రుల్ని పూర్తి చేసేందుకు, పాడుబడిన ఆయుష్ డిస్పెన్సరీల పునర్నిర్మాణానికి, వివిధ ఆయుష్ పథకాలకు, రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఆయుష్ కళాశాలలు, ఆసుపత్రులను మెరుగుపర్చేందుకు, నూతన ప్రభుత్వ ప్రకృతి వైద్య కళాశాల నిర్మాణానికి, రాష్ట్రంలోని 126 ఆయష్మాన్ ఆరోగ్య మందిరాలను పటిష్ఠం చేసేందుకు కేంద్ర సాయాన్ని కోరినట్టు మంత్రి వివరించారు.

రాష్ట్రంలోని 90 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్ని ఎన్ ఎబిహెచ్ గుర్తింపు కోసం పంపగా, 89 కేంద్రాలకు మంజూరు లభించినట్టు మంత్రి తెలిపారు. ఇతర రాష్ట్రాలలో ప్రభుత్వ ఆయుష్ కళాశాలలు ఎక్కువ సంఖ్యలో ఉండగా, రాష్ట్రంలో కేవలం ఒక్క ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల ఉన్నందున మరో కళాశాల నిర్మాణానికి కేంద్ర సాయాన్ని కోరగా, సానుకూల స్పందన లభించినట్టు మంత్రి తెలిపారు. ఈ మేరకు ధర్మవరంలో నూతన ఆయుర్వేద కళాశాలను, దాని అనుబంధ 100 పడకల ఆసుపత్రిని నిర్మించే ఆలోచన చేసినట్టు ఆయన వెల్లడించారు. రాష్ట్రానికి ఆయుర్వేద కళాశాలల్లో ఈ విద్యా సంవత్సరానికి అదనంగా యూజీ, పిజి సీట్ల కేటాయింపు కోరగా కేంద్రం సానుకూలంగా స్పందించినట్టు మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు.

కేంద్రం హామీ మేరకు విశాఖపట్నంలో 50 పడకల ఆయుష్ ఆసుపత్రికి రూ.8.50 కోట్లు, కాకినాడలోని ఆసుపత్రికి రూ.8 కోట్లు, ఆరోగ్య మందిరాలకు రూ.5.75 కోట్లు, ఆయుష్ కళాశాలలకు రూ. 20 కోట్లు కేంద్ర నిధులు లభించనున్నట్టు మంత్రి వివరించారు. సిబ్బంది శిక్షణ కోసం అదనంగా మరో 10 కోట్లు కావాలని కేంద్రాన్ని కోరామన్నారు.

### మాజీ సీఎం జగన్ నిర్వాకంపై మంత్రి మండిపాటు

ఐదేళ్ళ పాలనలో 17 ప్రభుత్వ వైద్య కళాశాలలను నిర్మిస్తామని నానా ఆర్భాటం చేసిన మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వాస్తవంగా వాటి పట్ల పూర్తి నిర్లక్ష్యం వహించారని వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ మండిపడ్డారు. తమ పాలనా కాలంలో సొంత నియోజకవర్గమైన పులివెందులలో నెలకొల్పాల్సిన వైద్య కళాశాల పట్ల కూడా చిత్తశుద్ధితో పనిచేయకుండా రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకొచ్చిన నెల రోజుల్లోపే జగన్ రెడ్డి అసత్య ఆరోపణలకు దిగజారారని ఆయన దుమ్మెత్తిపోశారు. రూ.8500 కోట్లతో 17 కళాశాలలను నిర్మిస్తామని చెప్పి అధికారంలో నుండి దిగిపోయేనాటికి కేవలం రూ.2125 కోట్ల మేరకే (25 శాతం)పనులు పూర్తి చేసినట్టు చూపి అందులోనూ కేవలం రూ. 1451 కోట్ల మేరకే(16 శాతం) చెల్లింపులు చేసిన మాజీ ముఖ్యమంత్రికి నేడు కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదని సత్యకుమార్ యాదవ్ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి అధికారం నుండి వైదొలగే నాటికి పులివెందుల వైద్య కళాశాల నిర్మాణానికి సంబంధించి 48 శాతం బోధనా సిబ్బంది లోటుతో పాటు 37 శాతం మేరకు ఇతర అనుబంధ బోధనా సిబ్బంది లోటు ఉందని జాతీయ వైద్య సిబ్బంది ఎత్తిచూపిందని... ఈ లోటులను తమకు లభించిన నెల రోజుల్లో కూటమి ప్రభుత్వం ఎలా పూర్తి చేయగలుగుతుందని మంత్రి నిలదీశారు. రెండో దశలో నిర్మించాల్సిన మరో నాలుగు కాలేజీల్లో పరిస్థితి ఇంకా దారుణంగా ఉండడంతో ఈ విద్యాసంవత్సరానికి వాటిల్లో ప్రవేశాలు చేపట్టడం కుదరలేదని... ఈ దుస్థితికి కేవలం జగన్ రెడ్డే బాధ్యుడని మంత్రి స్పష్టం చేశారు.

వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న 17 ప్రభుత్వ వైద్య కళాశాలల న్నింటినీ తగు విధంగా పూర్తి చేసి విద్యార్థుల ప్రవేశాలు చేసి తీరుతామని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. మొదటి దశలో చేపట్టిన 5 కళాశాలలు ఇప్పటికే ముందుకు సాగుతున్నాయని, మిగిలిన వాటిని ముందుకు తీసుకుపోవడానికి తగు మార్గాలు పరిశీలిస్తున్నామని ఆయన చెప్పారు. పిపిపి మోడల్, వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ అవకాశాలను మదింపు చేస్తున్నామని మంత్రి తెలిపారు.

ఈ కళాశాలలను మూసి వేయడానికి కుట్ర జరుగుతోందన్న దుష్ప్రచారాన్ని మంత్రి ఖండించారు.

## వేణు స్వామిపై కేసు నమోదు

### నాంపల్లి కోర్టు ఆదేశం

### వేణు స్వామి ప్రజలను మోసం చేస్తున్నారంటూ ‘టీవీ5’ మూర్తి పిటిషన్



**హైదరాబాద్,మహానాడు:** తన వివాదాస్పద జ్యోతిషంతో తనను తాను మార్కెటింగ్ చేసుకునే వేణు స్వామికి హైదరాబాద్ లోని నాంపల్లి కోర్టు షాకిచ్చింది. ఆయనపై కేసు నమోదు చేయాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. జాతకాల పేరుతో ప్రజలను వేణు స్వామి మోసం చేస్తున్నారని, ప్రధాని మోదీ ఫొటోను కూడా మార్ఫింగ్ చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కోర్టులో ‘టీవీ5’ మూర్తి పిటిషన్ వేశారు. వేణు స్వామి మోసాలను వెలుగులోకి తీసుకొచ్చిన తనపై కుట్ర పన్నారని పిటిషన్ లో మూర్తి పేర్కొన్నారు. పిటిషన్ ను విచారించిన కోర్టు.. పిటిషనర్ వాదనలతో ఏకీభవించింది. వేణు స్వామిపై కేసు నమోదు చేసి, విచారణ జరిపాలని జూబ్లీహిల్స్ పోలీసులను ఆదేశించింది.దీనితో టీవీ5 మూర్తి తన వాదన నిజమేనన్న వాదనకు బలం చేకూరినట్టయింది.







# గణనాథుడికి మంత్రి లోకేష్ ప్రత్యేక పూజలు

### ఘనంగా స్వాగతం పలికిన మండప నిర్వాహకులు, కూటమి నేతలు

**మంగళగిరి, మహానాడు:** గణేశుడి నవరాత్రి మహెూత్సవాలను రాష్ట్ర ప్రజలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకొంటున్నారు. ఊరువాడల్లో గణనాథుడి మండపాలను ఏర్పాటుచేసి పూజలు నిర్వహిస్తున్నారు. మంగళగిరి పట్టణంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దర్శించుకున్నారు. మండపాల్లో వివిధ రూపాల్లో కొలువుదీరిన గణనాథుడ్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు, కూటమి నేతలు మంత్రి నారా లోకేష్ కు ఘనంగా స్వాగతం పలికారు. మంగళగిరి పట్టణం మెయిన్ బజార్ లో ఆర్యవైశ్య సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేశుడి మండపాన్ని మంత్రి దర్శించుకున్నారు. రూ.2.3 కోట్ల విలువైన నోట్లతో అలంకరించిన గణేశుడికి లోకేశ్ పూజలు నిర్వహించారు. గణలక్ష్మి, గణనాథుడికి తొలి హారతి ఇచ్చారు. అనంతరం సీతారామ కోవెలలో ఛత్రపతి శివాజీ యూత్ నేతృత్వంలో ఏర్పాటుచేసిన వినాయకుడి మండపాన్ని దర్శించుకున్నారు.

సత్తెనపల్లి సుబ్బయ్య సెంటర్, జీఆర్ స్కూల్ సెంటర్ లో ఏర్పాటు చేసిన చేనేత వినాయకుడి విగ్రహం, 25వ వార్డు, తాడేపల్లి బైపాస్ నారా లోకేష్ క్రీడా మైదానంలో ఏర్పాటుచేసిన గణేశుడి మండపాలను మంత్రి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విఘ్నాలు తొలగి రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా మంత్రి ఆకాంక్షించారు. మంత్రి నారా లోకేష్ రాకను పురస్కరించుకుని కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. అనంతరం వారితో కలిసి ఫోటోలు దిగారు.























Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144